హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

304693

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం
హైదరాబాదు
ఆదివారం
7-12-1975

THE ANDHRA PATRIKA
Regd. H/HD. 231

సంపుటం : 62
సంచిక : 242
పుటలు : 6
వెల: 25 పైసలు

మాన్‌ఫార్మా వారి నూతన పరిశోధన
ALISAT (TABLETS)
వాత వ్యాధులకు దివ్యౌషధము
100 టాబ్లెట్స్ రు. 5/-
.....వివరములకు.....
MAN PHARMA
Post Box No. 363, Vijayawada-2.

ఆల్విన్స్ రిఫ్రిజిరేటర్స్
మీ ఇంటికి ఆనందమయం చేకూర్చండి.
వివిధ కెపాసిటీలలో లభించును.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.), అప్పిపేట, విజయవాడ—10.
బ్రాంచీలు: పై బాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & నెల్లూరు.

రాష్ట్రంలో ఆదాయవర్గాలవారిపై ఆరోగ్యపన్ను విధింపుకు నిర్ణయం

హైదరాబాదు, డిశంబరు 7 : గ్రామీణ ప్రాంతాలలో, ముఖ్యంగా స్త్రీలు, పిల్లలకు వైద్య సదుపాయాలను పెంపొందించేందుకు గాను రాష్ట్రంలో ఆదాయం వున్న వారి పరిపై ఆరోగ్యం పన్ను విధించేందుకు నిర్ణయం జరిగింది.

వైద్య, ఆరోగ్యశాఖ సంప్రతింపుల సంఘం నిన్న ఆరోగ్యశాఖ మంత్రి కార్యాలయంలో సమావేశమై పై నిర్ణయం చేసింది.

గ్రామ స్థాయిలో స్థానిక నాయకులు, యితర సంస్థలకు ప్రమేయం కల్పించి కుటుంబ నియంత్రణ కృషిని ఉధృతం చేసేందుకు యీ సంఘం తలపెట్టింది. గ్రామీణ ప్రాంతాలలో "ప్రజా ఆస్పత్రుల" విషయంలో ప్రభుత్వ పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం ప్రకారం స్థానిక ప్రజలు రు. 2 లక్షలు సేకరిస్తే, 'ప్రజా ఆస్పత్రి' ఏర్పాటుకు కావలసిన తక్కిన రు. 2.5 లక్షలు ప్రభుత్వం డాక్టర్లు, మందుల రూపేణా సమకూరుస్తుంది.

అనంతపురం జిల్లా, మడకశిర గ్రామంలో త్వరలో ఆస్పత్రి భవన నిర్మాణాన్ని ప్రారంభించేందుకుగాను ఆ గ్రామ పేద ప్రజలు రు. 2 లక్షలు విరాళంగా యివ్వడాన్ని ఈ సంఘం ప్రశంసించింది. చింది. హిందూపురంలో ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేసేందుకు గాను ఆ పట్టణ ప్రజలు రు. 3 లక్షలు సేకరించారు. ప్రభుత్వము యీ విరాళాలను స్వీకరించింది. భవన నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్య తీసుకోబడుతున్నది. కడప ఆస్పత్రిలో అదనపు వార్డుల నిర్మాణానికి కడప ఎన్. జి. వో. లు రు. 1 లక్ష విరాళంగా యిచ్చారు. మరో లక్ష రూపాయలు విరాళాలుగా స్థానికంగా సేకరించవలసిందిగా ప్రభుత్వము కడప ఎన్. జి. వో. లను కోరింది. జనవరిలో అదనపు బ్లాకు నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుంది.

పట్టపగలు రు. 25 వేలు చోరీ

నిజామాబాదు, డిశంబరు 6 : స్థానిక మార్కెట్ కేంద్రం అయిన 'గాంధీ గంజ్' లోని ఒక దుకాణము నుండి యిటీవల పట్టపగలే 25 వేల రూపాయలు మాయమయినాయి. యింతవరకూ దొంగ దొరకలేదు. ఈ విషయం పట్టణంలో అందరూ విచిత్రంగా చెప్పుకుంటున్నారు. (స్వ. వి.)

ఈ ఏడు 1140 లక్షల టన్నుల ధాన్యాల ఉత్పత్తి: షిండే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 6 : భారత ప్రభుత్వ ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే రెండు ఏంటలు కలిపి ఆహార ధాన్యాలు 120 నుంచి 130 లక్షల టన్నుల వరకు క్రిందటేడాది మీద ఈ ఏడాది అధికంగా ఉండవచ్చునని చెప్పారు. మొత్తం 1140 లక్షల టన్నుల పంట ఉత్పత్తి ఉండవచ్చునన్నారు.

క్రింద టేడాది గిడ్డంగులలో ధాన్యం లేక ఎరువులు పెట్టగా ఈ ఏడాది పంట పుష్కలంగా ఉండడం వల్ల గిడ్డంగుల సమస్య వచ్చినదనీ, అయినా సర్దుబాటు చేసుకోగలమన్నారు. ఈ ఏడాది కొన్ని నిల్వలు ఏర్పడగలవన్నారు.

బాగా పనిచేసే 'వర్సిటీల్లో' ప్రభుత్వజోక్యం ప్రశ్నే లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 7 : విశ్వవిద్యాలయ వ్యవహారాల్లో ఉపాధ్యక్షుడు బాగా చేసుకోవలసివున్నప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు చెప్పారు.

తాము చేసిన నియామకాలు బాగున్నవని తరిమారిని చెప్పినప్పుడు తాము చేసిన నిర్ణయం సవ్యమైందని తమకు ఆత్మవిశ్వాసం పెరగగలదని ఆయన అన్నారు.

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డా సచ్చిదానందమూర్తిని అభినందించడానికి ఆంధ్ర సారస్వత పరిషత్ భవనంలో అతిదేయ వర్గంవారు గత సాయంత్రం ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పైవిధంగా చెప్పారు

డా సచ్చిదానందమూర్తి గుణగణాలను ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు, శ్రీ నార్ల వేంకటేశ్వరరావు, శ్రీ కె. వి. గోపాలస్వామి, న్యాయమూర్తి శ్రీ వి. మధుసూదనరావు, ప్రొ. వి. మధుసూదనరెడ్డి ప్రసంగించారు.

ప్రశంసలకు ప్రత్యుత్తరమిస్తూ డా. సచ్చిదానందమూర్తి వివిధ విశ్వవిద్యాలయాలలో ఒకే నిధానమైనటువంటి బోధన విషయాలు పెట్టటం కన్నా ఎవరి ప్రత్యేకత వారు వుంచుకోవాలని సూచించారు. బోధనా ప్రమాణాలు, బోధకుల యోగ్యతార్హతలు పెరగాలన్నారు. డా. రాధాకృష్ణ, డా. సి. ఆర్. రెడ్డి, ఆచార్య నరేంద్రదేవ్ తమకు గురుతుల్యులని తెలియజేశారు.

టోక్యో, డిశంబరు 6 : తూర్పుమండలం డేవిస్ కప్ టెన్నిస్ పోటీలో భారత్ ఆటబాడు అనంద్ అమృతరాజ, జపాన్ ఆటగాడు తోషిరోసాకైను 7—5, 7—5, 0—6, 6—2 గేమ్స్‌లో నేడు వోడించాడు.

అడవులు

అడవుల అభివృద్ధి వ్యవహారం సమష్టి జాబితాలోకి తీసుకోవాలనే దృష్టి కనిపిస్తోందనీ, అయితే రాష్ట్రం అభిప్రాయాలు తెలుసుకోవలసి ఉన్నదని నిన్న అడవుల కేంద్ర సలహామండలి సభ వివరాల గూర్చి ఆయన చెప్పారు. ఇదివరకు మొత్తం దేశంలో మూడో వంతు అడవులే ఉండాలనే విధానం వల్ల కొన్ని చిక్కులు ఏర్పడినవనీ, అందువల్ల కొండ ప్రాంతాల్లో 60 శాతం అడవులు ఉండాలని పెడితే మైదానాల్లో ఉండే లోటుకు సరిపోగలదన్నారు. గిరిజనులను ఉద్యోగాల్లోకి తీసుకోవడంలో ఉపాధికల్పన కేంద్రాల ప్రమేయం అవసరం లేదని తీర్మానం ప్రదేశ్ చేసిన నిర్ణయాన్ని తాము ఇతర రాష్ట్రాలకు సూచిస్తున్నామన్నారు.

అడవులను ఉభయ శాసనసభల అనుమతి లేకుండా తగ్గించరాదని కర్ణాటక ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ఇతర రాష్ట్రాలు గూడా పాటించవచ్చునన్నారు.

కేంద్రమంత్రి ఇనాల సచివాలయంలో జరిపిన పత్రికా విలేకరుల సమావేశంలో ఈ విషయాలు తెలిపినప్పుడు వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు, ఆటవీ శాఖా మంత్రి శ్రీ ఇబ్రహీం అలీఅన్సారీ ఉన్నారు

తిరుపతి జనతా బజార్ మేనేజర్‌కు శిక్ష, జుల్మానా

తిరుపతి, డిశంబరు 7 : మిరప్పొడి కల్తీ చేసినందుకు యిక్కడి జనతా బజార్ మేనేజర్ గురుస్వామినాయుడుకు 6 నెలలు జైలు శిక్ష, రు. 1500 జుల్మానాలను స్థానిక అదనపు ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఆంజనేయులు విధించారు. ఎ. పి. పి. శ్రీ రామచంద్రరాజు ప్రాసిక్యూషన్ నడిపారు. స్వ.వి.

రోడ్డు రవాణాసంస్థ రాజధాని నగరంలో బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం ఎన్నో 'స్టాపు'లవద్ద షెల్టర్లు నిర్మిస్తోంది. అయితే అప్జల్‌గంజి బస్సు స్టాపులో! స్వాతంత్ర్య రజతోత్సవ సంవత్సరం (1972) లో అప్పటి ముఖ్యమంత్రి తిచేత శంకుస్థాపన చేయించిన షెల్టరు నిర్మాణమూ తం ఇంకా ప్రారంభం కాలేదు, ఆనాడు అక్కడ నెలకొల్పిన ఈ దిమ్మ మటుకు ప్రయాణికులనూ, పౌరులనూ వెక్కిరిస్తున్నట్లుగా నిలిచివుంది. బస్సులకోసం పడిగాపులు పడేవారు ఎండవేళలో దానినీడనే తలదాచుకుని తపిస్తి పడుతున్నారు.

ఫాసిస్టు శక్తులతో పోరాటంలో ప్రధానికి ప్రజాస్వామ్య శక్తులకు మద్దతు: పాట్నాసభ ప్రకటన

పాట్నా, డిశంబరు 7 : దేశంలోని ఫాసిస్టు శక్తులతో పోరాటంలోను, బయటి నుండి ప్రమాదాలను ఎదుర్కోవడంలోను భారత ప్రజాస్వామ్య శక్తులకు, ప్రధాని శ్రీమతి గాంధికి పూర్తి మద్దతును—యిక్కడ ఫాసిజానికి వ్యతిరేకంగా జరిగే అంతర్జాతీయ సమావేశం ప్రకటించింది. 800 మాటలున్న యీ సంఘీభావ ప్రకటనలో, బాంగ్లాదేశ్ సంఘటనల అనంతరం బయటి ప్రపంచం నుండి భారత్‌కు ప్రమాదం చాలా పెరిగిందని, దేశంలో ఫాసిస్టు శక్తుల సమయం కోసం తహతహ పడుతున్నదని పేర్కొన్నారు.

50 దేశాల సమావేశపు "పంచశీల"గా ప్రశంసింపబడిన యీ ప్రకటనను నిన్న సాయంత్రము సర్వసభ్య సమావేశం అత్యంతోత్సాహంతో ఆమోదించింది.

అత్యవసర పరిస్థితిని, ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని కూడా యీ "పాట్నా ప్రకటన" బలపరచింది. ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు సామాజికాభివృద్ధిని సాధించేందుకు వుద్దేశింపబడినవని పేర్కొన్నది.

అమెరికా నుండి వచ్చిన ప్రొ. మార్క్ సాల్మన్, సమావేశం సారథ్య సంఘం తరపున యీ ప్రకటనను సర్వసభ్య సమావేశం ముందు వుంచారు. పోలాండ్ మాజీ ప్రధాని శ్రీ జోసెఫ్ భలసరవారు.

ఎ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీమతి పూరబిముఖర్జీ, పి. పి. ఐ. కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణన్, అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ కె. మనోహర్ తమ తమ పార్టీల తరపున, యీ ప్రకటనను ప్రతిపాదించిన విదేశ ప్రతినిధులను అభినందించారు.

అంగోలా నుండి, దురాక్రమణ జరిపే సామ్రాజ్యవాదుల సైన్యాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా అమెరికా, దక్షిణాఫ్రికా, రోడీషియా, జాయిర్, చైనాలను విమర్శించింది. ఎం. పి. ఎల్. ఎ. ఆక్రమణ ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని అన్నిదేశాలు గుర్తించాలని కోరింది.

స్పెయిన్, పనామా, దక్షిణాఫ్రికాలకు సంబంధించిన తీర్మానాలు కూడా సర్వసభ్య సమావేశం ముందుకు వచ్చాయి.

హిందూ మహాసముద్రంలో అమెరికా సైనిక స్థావరం లేకుండా చూడాలనీ ఒక తీర్మానం కోరింది. అయుధ పోటీని నిరోధించేందుకు, నిరాయుధీకరణను సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకునే సంవత్సరంగా 1976 ను పరిగణించేందుకు ప్రపంచ శాంతి మండలి చేసిన విజ్ఞప్తిని బలపరచవలసిందిగా ప్రపంచ ప్రజలను సమావేశం కోరింది.

కుటీర పరిశ్రమల అభివృద్ధిపై అధిక శ్రద్ధ: గవర్నరు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 6 : దేశంలో విస్తృత ప్రాతిపదికపై కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడం గురించి ఆర్థిక శాస్త్రవేత్తలు, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో నిపుణులైన వారు పరిశోధన జరపాలని గవర్నరు శ్రీ ఎస్. చోబుల్‌రెడ్డి నేడిక్కడ కోరారు.

దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే కుటీర పరిశ్రమలపై ప్రాధాన్యత, శ్రద్ధ పెరగాలని ఆయన నేటి సాయంత్రం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల 18వ సంస్థాపన దినోత్సవ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

పరిపాలన, వ్యాపార నిర్వహణ మొదలయిన రంగాల్లో సుశిక్షితులయిన వ్యక్తులను తయారు చేయడంలో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల చేస్తున్న కృషిని గవర్నరు కొనియాడారు. వేగంగా పరిణామం చెందుతున్న ప్రస్తుత సామాజిక వ్యవస్థలో యాజమాన్యం, కార్మికవర్గం మధ్య వుండవలసిన సత్సంబంధాలను గూర్చి ఈ కళాశాల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ, నిర్వాహక, కార్మిక వర్గాల మధ్య సుహృద్భావం, సదవగాహన వల్లనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. కళాశాలపాలకమండలి అధ్యక్షుడు, మాజీ గవర్నరు శ్రీ ధర్మవీర మాట్లాడుతూ కుటీర పరిశ్రమల అభివృద్ధి విషయమై దేశంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్టాఫ్ కళాశాల సంయుక్త సంప్రతింపులు కోరినవనీ, తమ కళాశాల ఆ సందర్భంలో కొన్ని పరిశీలనలు జరుపుతున్నదనీ అన్నారు.

ప్రారంభంలో, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. పి. సేన్ స్వాగతం చెప్పారు.

అనంతరం ఉస్తాద్ ముస్తాక్ అలీఖాన్ (వారణాసి) సితార్ వాద్య కచేరీ జరిగింది.

విద్యుత్ ఉద్యోగి ఆత్మాహుతి యత్నం

నెల్లూరు, డిశంబరు 6: గూడూరులో విద్యుత్‌శాఖ ఉద్యోగి నిన్న మధ్యాహ్నం ఆత్మాహుతికి యత్నించిన విషయం ఇప్పుడు ఇక్కడ తెలియ వచ్చింది. ఆతడిప్పుడు అసుపత్రిలో ప్రమాద స్థితిలో ఉన్నాడు.

విద్యుత్‌శక్తి బిల్లుల వసూలుచేసే కార్యాలయంలో కాకర్ల సాందురంగారావు ఒక గుమాస్తా. వయసు 28 సంవత్సరాలు. అతనికి 1973 నుంచి రావలసిన జీతం బకాయి సూపరింటెండింగు ఇంజనీరుకు ఎన్ని విన్నపాలుచేసుకున్నా మంజూరు కాలేదు. అతనికి విజయవాడలో పనిచేస్తున్న ఒక గుమాస్తా ఆ బకాయి మొత్తం తీసుకుని తనకు యివ్వకుండా మోసగించాడని ఆరోపిస్తూ ఆ గుమాస్తా యింటికి వెళ్లి అతడి ఎదుటనే పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఆ గుమాస్తా ఆ డబ్బు తిరిగి యివ్వడానికి అంగీకరించి, ఆ మొత్తం తీసుకుని రమ్మని చెప్పి పంపించాడు. ఆ డబ్బు తీసుకుని వస్తుండగా ఆ ఉద్యోగి ఆత్మాహుతి యత్నం చేసాడు. ఆ సమయంలో ఆ గుమాస్తా అక్కడ లేడు. ఆ ఉద్యోగి ఆత్మాహుతి యత్నం చేసిన విషయం ఇప్పుడు ఇక్కడ తెలియ వచ్చింది. ఆతడిప్పుడు అసుపత్రిలో ప్రమాద స్థితిలో ఉన్నాడు.

భారత్ బంగ్లాదేశ్ చర్చలు

న్యూఢిల్లీ, డిశంబరు 6 : భారత, బాంగ్లాదేశ్ ప్రతినిధివర్గాలు ఇవాళ ఇక్కడ రెండు విడతలు చర్చలు జరిపాయి. బాంగ్లాదేశ్‌లో ఇప్పుడున్న పరిస్థితి దృష్ట్యా ఉభయదేశాల మధ్యగల సంబంధాలను వారు చర్చించారు. నేటి చర్చలు 3న్నర గంటలు సేపు జరిగాయి.

బాంగ్లాదేశ్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సత్తార్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసి బాంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ సయీం పంపిన సందేశాన్ని ఆమెకు స్వయంగా అందజేశారు. నేటిరుపురి సమావేశం 30 నిమిషాలు పాటు జరిగింది. ఇంతకుమించి నేటి చర్చలను గురించిన వివరాలేమీ తెలియరాలేదు.

నేడు ఉదయం జరిగిన రెండు గంటల సంప్రతింపులకు ఉభయ ప్రతినిధి బృందాల సభ్యులు అందరూ హాజరైనారు.

బంగ్లాదేశ్ ప్రతినిధి బృందానికి శ్రీ ఎ. సత్తార్ నాయకత్వం వహిస్తున్నారు. ఉభయ దేశాల సంబంధాలను మరింత పెంపొందించే నిమిత్తం అధ్యక్షుడు శ్రీ సయీం ఈ బృందాన్ని భారత్‌కు పంపారు.

భారత ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాలశాఖలోని విధాన రచనాసంఘం అధ్యక్షుడు శ్రీ జి. పార్థసారథి నాయకత్వం వహిస్తున్నారు. విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవల్ సింగ్, ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధర్, బంగ్లాదేశ్ వ్యవహారాలకు సంబంధించిన సంయుక్త కార్యదర్శి శ్రీ జె. సి. అజ్మని వున్నారు.

ఇస్రాయిల్‌కు సహాయం బంద్: సమితి తీర్మానం

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 6 : సమితి ప్రణాళికను అతిక్రమించి అరబ్ ప్రాంతాల ఆక్రమణను ఇంకా కొనసాగిస్తున్నందుకు ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఇస్రాయిల్‌ను ఖండించింది.

ఆక్రమిత ప్రాంతాలను ఖాళీచేయనంత వరకూ, పాలస్తీనా ప్రజల జాతీయ హక్కులను నిరాకరించి నంతవరకూ ఇస్రాయిల్‌కు అన్ని విధాలైన సైనిక, ఆర్థిక సహాయాలూ నిలుపు చేయాలనికూడా సమితి సమస్త దేశాలనూ అర్థించింది.

పశ్చిమాసియాపై వారం రోజుల సర్వప్రతినిధి సభ చర్చ నిన్న ముగిసింది.

బోర్డ్‌పథనుటిగట్టునహా బ్రాన్‌లోగలఅల్—ఇబ్రహీం మసీదులో మత సంబంధమయిన ఆచారాలను మార్పు చేసే ప్రయత్నాలను విరమించవలసిందిగా ఇస్రాయిల్‌ను కోరుతూ ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాజకీయ సంఘం ఒక తీర్మానం ఆమోదించింది.

గుంటూరప్పందెం: తమిళనాడు ప్రభుత్వ దరఖాస్తు

న్యూఢిల్లీ, డిశంబరు 6 : తమిళనాడులో గుంటూరు పందాలపై విధించబడిన ఆంక్షను నిలుపు చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల జారీ చేసిన 'స్టే' ఉత్తర్వును ఉపసంహరించాలనీ, లేక సవరించాలనీ రాష్ట్ర ప్రభుత్వం ఒక దరఖాస్తు పెట్టుకుంది.

దర ఖాస్తును విచారణకు 11వ తేదీన తీసుకోగలమని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఏ. ఎన్. రాయ్ ప్రకటించారు.

దేశంలో ఫాసిస్టు ధోరణులు: చవాన్ హెచ్చరిక

సతారా, డిశంబరు 6 : భారత దేశంలో ప్రజాస్వామ్యం ఫాసిస్టు శక్తుల చెదిరింపులకు లొంగి పోలేదనీ, దానిని అభేద్యం చేసి, బాధ్యతా రహితమైన ఒక అవ్యవస్థగా దిగజారి పోనీయకుండా చూడటానికి మనము దృఢ నిశ్చయంతో వున్నామనీ విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ స్పష్టం చేశారు. సతారా కాంగ్రెసు సంఘము, రాష్ట్ర రవాణా కార్మికుల సమస్యా పరిష్కారం చేసిన ఫాసిస్టు వ్యతిరేక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ పైవిధంగా తెలియజేశారు.

హైదరాబాద్ వాతావరణం

హైదరాబాదు, డిశంబరు 7 : నిన్న రాజధాని నగర వాతావరణం కనిష్ఠంగా వుంది:

అధికోష్ణం	...	29 సె.
అల్పోష్ణం	...	16 ,,
తేమ	...	35 శాతం
వర్షపాతం	...	రేదు.

నేడు ఆకాశంలో మేఘాలుండవు. రాత్రి ఉష్ణోగ్రత పడిపోవచ్చు.

భారత్ వ్యతిరేక ప్రచారాన్ని నమ్మవద్దు

ఈజిపు ప్రజలకు రాష్ట్రపతి విజ్ఞప్తి

కైరో, డిశంబరు 6 : భారతదేశంలో ముస్లింలను సరిగా చూడటం లేదంటూ స్వార్థశక్తులుచేసే ప్రచారాన్ని నమ్మవద్దని ఈజిప్టు ప్రజలకు రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ విజ్ఞప్తిచేశారు.

వెయ్యి సంవత్సరాలనాటి అల్ అజహర్ విశ్వవిద్యాలయం వెలుపట జరిగిన సభలో ప్రసంగిస్తూ, భారత్ మతప్రాతిపదికపై విభజన్నైనప్పటికి లౌకికవ్యవస్థను అనుసరిస్తున్నదని, అన్నిమతాలకూ భారతదేశంలో సమానమైన పరిగణనవున్నదని రాష్ట్రపతి అన్నారు.

భారత్‌లో ఎటువంటి విచక్షణకూ గురి కాకుండా ముస్లింలు అత్యున్నత పదవులు చేరుకోగలిగారని, రాష్ట్రపతి చెప్పారు.

ఈ ప్రచారాన్ని సాగిస్తున్నది పాకిస్తానేనని రాష్ట్రపతి ప్రత్యేకించి పేర్కొన్నప్పటికీ భారతదేశంలో ముస్లింలను సరిగా చూడటం లేదని పాకిస్తాన్ దుష్ప్రచారం చేస్తున్న సంగతి ఇక్కడ అందరికీ తెలిసినదే.

నిరాధారమైన ఇటువంటి ఆరోపణలను ఖండించవలసిందిగా ఈజిప్టు ప్రజలకు రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

భారతదేశాన్ని విభజించాలన్న పాకిస్తాన్ కోరిక ఇస్లాంమత ధర్మానికి విరుద్ధమైన కోరిక అని, పాకిస్తాన్ ఆవిర్భవించిన కోరిమ్మటికే దేశ విభజనానంతరం 6 కోట్ల మంది ముస్లింలు భారతదేశంలోనే వుండిపోయారు, ఇండోనేషియా, బంగ్లాదేశ్‌ల తరువాత ముస్లింలు ఎక్కువమంది వున్నది భారత్‌లోనే నని రాష్ట్రపతి చెప్పారు. భారతదేశంలోనే ముస్లింలకు వ్యక్తిపరమైన న్యాయశాస్త్ర ప్రకారం హక్కులు వున్నాయనీ, ప్రాథమికలు జరుపుకునే స్వేచ్ఛవున్నదనీ, వారి మత సంస్థలు జాగ్రత్తగా కాపాడబడుతున్నాయనీ శ్రీ అహ్మద్ ఈజిప్టు ప్రజలకు తెలియజేశారు.

భారతదేశం అవుకివ్యవస్థను అనుసరించడానికి నిర్ణయించుకున్నందువల్ల భారత్‌లో మతాలకు తావులేదని భావించరాదని, అన్ని మతాలూ సమానాదర్శంలో ఇక్కడ వర్ధిల్లుతున్నాయని రాష్ట్రపతి అన్నారు.

ఆలీఅజహర్ విశ్వవిద్యాలయం అధిపతి డా. అబ్దుల్‌హలీమ్ మహమూద్ మాట్లాడుతూ, రామమధ్య భారత్ సందర్శించినప్పుడు, ఇస్లాం సంస్కృతికి విభిన్నమైన అన్ని రూపాలలో అక్కడ చక్కగా పరిరక్షించబడుతున్నట్టు గమనించామని చెప్పారు భారత్‌లోని ముస్లిం సోదరులను కలుసుకున్నామని వారంతా అక్కడ సర్వహక్కులతోనూ, స్వేచ్ఛలతోనూ జీవిస్తున్నట్టు కూడా తెలుసుకున్నామని ఆయన అన్నారు.

సమావేశానంతరం రాష్ట్రపతి అల్ అజహర్ మసీదులో ప్రార్థనచేశారు.

సికింద్రాబాద్‌దుకాణాలనించి రైల్వే పరికరాల స్వాధీనం

న్యూఢిల్లీ, డిశంబరు 6 : రైల్వే భద్రతా బలంవారు ఈమధ్య ఒకచోట 8 సార్లు జరిపిన దాడులలో రు. 1.31 లక్షలు చేసే దొంగిలించబడిన రైల్వే ఆస్తులు పట్టుబడ్డాయి.

ఇందులో సికింద్రాబాదులో పట్టుబడ్డ వస్తువుల విలువ రు. 10 వేలు. దొంగిలించబడిన రైల్వే పరికరాలు కావే రెండు దుకాణాలపై దాడిచేయగా ఈ వస్తువులు దొరికాయి.

దొంగిలించబడిన అస్తులను కొనేవారిపై ఈ మధ్య రైల్వే భద్రతాబలం దాడులను అధికం చేస్తోంది. ఈ దాడుల ఫలితంగా దొంగిలించబడిన వివిధవస్తువులు పట్టుకోగలుగుతున్నారు.

అక్టోబరు 16న బొంబాయిలో ఒక దుకాణంపై దాడిచేయగా అందులో రు. 50 వేలుచేసే దొంగిలించబడిన వివిధ వస్తువులు దొరికాయి. ఇలాగే తూర్పు రైల్వేలోని మొజామా అనేచోట వారే దుకాణంలో రు 30 వేల వస్తువులు దొరికాయి. అక్కడ ఒక వ్యక్తిని అరెస్టుచేశారు. అదిదర్ లనే చోట ఇద్దరు సాత కేదీ ఇళ్లు సోదాచేయగా 24 వేలు చేసే వస్తువులు దొరికాయి.

తగ్గింపుధరలపై HMV రికార్డులు
విజయ & కో
విజయవాడ, ఏలూరురోడ్.
గుంటూరు, జిన్నాటవర్ వద్ద.

కమెంటో
ఎడిటర్: వినుకొండ నాగరాజు
యువతరం పంచలన రాజకీయ వారపత్రిక
వర్తమాన పరివర్తనాదశలో వేగంగా చోటుచేసుకొంటున్న మార్పుల్ని ప్రతిబింబిస్తూ ఆరు రంగుల ఆఫ్ సెట్ ముఖ చిత్రంతో 1976 జనవరి నుండి వారపత్రికగా వెలువడబోతుంది.
¼ డెమ్మీ సైజు: 20 పేజీలు: 50 పైసలు
అన్ని చోట్లా ధరావతు కట్టుగల ఏజంట్లు కావలెను
కమెంటో IV-0-41, L. B. STADIUM HYDERABAD-500001 PHONE 38408

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING
Opp II Town Police Stn., Dabagardens, VISAKHAPATNAM-4. | Opp. Kamma Hostel, Governorpet, VIJAYAWADA-2. | 110, S. D. Road, Paradise X Roads, SECUNDERABAD-3
పదిగువ ఇంజనీరింగ్ డిప్లమాలకు మరియు డిగ్రీలకు
ఉద్యోగులకు, నిరుద్యోగులకు, Postal/Personal శిక్షణ పొందుటకు ప్రవేశము కలదు. ప్రాస్పెక్టసు వెల రు. 4/- నగదు లేక M. O. ద్వారా.
1. A. M. I. E. :- స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E.T.E. (ఎలక్ట్రానిక్స్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S.I. (ఏరోనాటికల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A. M. I. I. Chem. E. (కెమికల్):- స్టూడెంట్‌షిప్. పార్టు, I & II
5. I. E. R. E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజనీరింగ్) (U. K) ఈ కైకోర్సులన్ని B. E. డిగ్రీకి సమానము
6. A. M. I. A. E. (ఆటోమొబైల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. I.C.E., I.M.E., I.E.E. & I.E.C.E. :- (ఎలక్ట్రిక్స్ & కైసర్)
ప్రవేశ అర్హత:- మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి. యస్.సి.
ఇంజనీరింగ్ డిప్లామా: మెట్రిక్ కానివారు, దిగువ కోర్సులకు అర్హులు.
8. Automobile Mechanic 9. Refrigeration & Air-Conditioning 10. Draughtsman 11. I.T.I. Standard (a) ఆటోసర్వీసింగ్ (b) కార్పెంటరీ (c) వెల్డింగ్ (d) ఎంట్రిక్ వైరింగ్
సౌకర్యములు:- లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి.
ఆఫీసు వేళలు: 9 A.M. to 1 P.M. & 5 P.M. to 6 P.M. ఆదివారము: 9 A.M. to 2 P.M.
ప్రిన్సిపాల్ B. N. REDDY, B.E., M.I.E. (1). చీఫ్ ఇంజనీర్ (Retd.) సికింద్రాబాద్.
గమనిక: ప్రవేశమునకు చివరి రోజు 10-12-75

వేలము ప్రకటన

ముత్త అండ్ కం. పాన్‌బ్రోకర్ నెం. 67 బజారువీధి, తిరుపతి లైసెన్స్ నెం. 57 సిజిఆర్—74 వీరి వద్ద కుదువవుంచిన నగలు వాయిదా పాయినప్పటికిన్ని వానను తీసుకొని పోని కుదువ నగలను తిరుపతి అర్బన్ లైసెన్స్ నెం. 139 వద్ద 23—12—75 తేదీన మ. 3 గం. నుండి బహిరంగముగా యేలం వేయబడును. నటకల శ్రీరాములు సెట్టి ప్రభుత్వము అనుమతించిన యేలందారు, నెం. 12—6—144 బజారువీధి,చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం యేమనగా చిత్తూరు గవర్నమెంటు శాండలుస్ఫుడ్ డిపోలో మహూరు 6 టన్నుల ఫైనల్ క్లీన్డ్ శ్రీ గంధపుపుడ్, మరియు మహూరు 5 టన్నుల శాప్‌వుడ్, 1975 వ సంవత్సరము డిశంబరు నెల 12 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ చిత్తూరుజిల్లా పడమటి అటవీశాఖాధికారిచే గాని వారిచే నియమింపబడినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. యితర విషయములు తెలిసికొనగోరువారు చిత్తూరు పడమటి అటవీశాఖాధికారివద్దనుండి తెలిసికొనవచ్చును.

కె. రామకృష్ణారెడ్డి,
చిత్తూరు, 20 నవంబరు 75 | చిత్తూరు పశ్చిమ అటవీశాఖాధికారి, చిత్తూరు.
DIPR No. 1506/advt/75

అంతర్జాతీయ తెలుగు సంస్థ

1. సమాజం— సంస్కృతి, 2. భాష— సాహిత్యం— అనువాదాలు, 3. ప్రచురణలు — అనే మూడుశాఖలకు ముగ్గురు డిప్యూటీ డైరక్టర్‌లు కావలెను.

అర్హతలు:—
ముఖ్యం: 1. ఎమ్.ఏ. (తెలుగు— మొదటి లేదా రెండవ శ్రేణి) పి హెచ్. డి. 2. బోధన—పరిశోధనలో 5సంవత్సరాల అనుభవం. 3. సాహిత్య రచనా శక్తి. 4. ఇంగ్లీషు భాషలో ప్రావీణ్యం.
వాంఛనీయం: అదనంగా ఎం.ఏ. డిగ్రీ—
హిస్టరీ/ సోషియాలజీ (సమాజం, సంస్కృతి శాఖలకు)
లింగ్విస్టిక్స్ (భాష— సాహిత్యం— అనువాదాల శాఖకు)
ఇంగ్లీషు ((ప్రచురణశాఖకు
వయస్సు—
40 సంవత్సరాలు మించరాదు. అర్హత్పైతే 5 సంవత్సరాలవరకుపొడిగించబడుతుంది.
జీతం— రు. 700—1250.

అర్హతలు, పుట్టిన తేదీ, అనుభవం, చేస్తున్న ఉద్యోగం, జీతం, ప్రచురణలు, వగైరాల వివరాలు సమగ్రంగా ఇమ్తా దరఖాస్తులను డైరక్టర్, అంతర్జాతీయ తెలుగు సంస్థ, 3—4—326—18, బర్కత్‌పురా, హైదరాబాదు— 27 కు 1975 డిసెంబర్ 31 వ తేదీలోగా పంపించవలెను. ఉద్యోగం చేస్తున్నవారు తమపై అధికారుల ద్వారా దరఖాస్తులు పంపించవలెను. ఉద్యోగ పరీక్షణ మొదటి దఫాగా ఒక సంవత్సరం. ఇంటర్వ్యూకు సొంత ఖర్చులమీదనే రావలెను.

డైరెక్టర్
Kuchi

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు పి. డబ్ల్యు. డి. లో రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండి మరియు ప్రఖ్యాతి గాంచిన సంస్థల నుండి సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకము దారునిచే కోరబడుచున్నవి.

వరుస నెంబరు.	పని పేరు	సుమారు విలువ	ధరావతు సొమ్ము పనియొక్క సుమారు విలువ లో 2%	టెండరు పత్రము ఖరీదు	పూర్తి చేయు కాలము.
1.	కొత్తగూడెం, రుద్రంపూర్ మరియుగౌతం పూర్ ప్రాంతములలో రోడ్లనునిర్మహించుట మరియు బాగు చేయుట,	290000	5800	20	కాంట్రాక్టు ఇచ్చినతేదీనుండి మూడు నెలలు.

1. టెండర్లు 12—12—1975వ తేదీ వరకు అందుకొనబడును.
2. టెండర్లు 13—12—1975వ తేదీ మధ్యాహ్నం 12—00 గంటలకు కొత్తగూడెములో తెరువబడును.
3. టెండరు పత్రములు ఖరీదును అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసరు (సి)నకుచెల్లించి పొందిన రశీదును డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (సివిల్), ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పి.ఒ. వారి కార్యాలయంనుండి ఏ పనిదినమునందైనా దాఖలు పరచి, 11—12—1975వ తేదీ వరకు ఆఫీసు పనిచేయు వేళలలో అనగా ఉదయం 7 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టెండరు పత్రములు పొందవచ్చును.
4. ధరావతు సొమ్ము లాళ్ళముగాగాని, లేక గవర్నమెంటు సెక్యూరిటీ రూపంగాగాని, (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్), వారి పేరున తాను విధముగా చెల్లించ బడునట్లు అసిస్టెంటు అకౌంట్స్ ఆఫీసర్ (సి) కొత్తగూడెం కాలరీస్ పి. ఒ. వారి కార్యాలయములో చెల్లింపవలెను. ధరావతు సొమ్ము రశీదును లేక సెక్యూరిటీలను టెండరునకు జతపరచి, ఆ విషయమును టెండరు ఉంచిన సీలువేయ బడిన కవరుపై వ్రాయవలెను. ఆ విధముగా వ్రాయబడని టెండరు చెల్ల నేరదు. ధరావతు సొమ్ము క్రింద నిల్వ ఉన్న బిల్లులను సర్దుబాటు చేయవలసినదిగా కోరు అభ్యర్థనలు గమనించబడవు.
5. ప్రభుత్వముచే ఎప్పటి కప్పుడు అమలునకు తెచ్చు కనీస వేతనముల చట్టమును అనుసరించి, కంట్రాక్టరుచే నియమింప బడిన కార్మికులకు కాంట్రాక్టుయొక్క 24వ క్లాజు యొక్క సాధారణ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించవలసి యుండునని ముఖ్యంగా కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకురావడమైనది.
6. కంట్రాక్టర్లు కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) ఆక్ట్ 1970 మరియు కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) సెంట్రల్ రూల్స్, 1971 క్రింద లైసెన్సు పొందియుండ వలెను.
7. ఎట్టి కారణములు తెలుపకుండా ఏదైనా టెండరును పూర్తిగా లేక పాక్షికముగా అంగీకరించు లేక ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారము ఈ దిగువ సంతకము దారు రిజర్వు చేసుకొని యున్నారు.
8. టెండరు షెడ్యూళ్ళకు జతపరచియున్న రిజిస్ట్రేషను పత్రమును భర్తీ చేయుచూ కంట్రాక్టర్లు తమ పేర్లను ది సింగరేణికాలరీస్ కంపెనీ లిమిటెడ్ నందు రిజిస్టరు చేయించు కొనవలెను. అందుకొరకు పైన తెలిపిన పత్రమును టెండరునకు జత పరచ వలెను.

కొత్తగూడెం కాలరీస్,
తేది: 18.11.1975.
116 Advt/75-76

జనరల్ మేనేజరు.

రాజ్ ట్రేడింగ్ కం॥
వైన్ మర్చంట్సు
రాజగోపాలాచారి వీధి. గవర్నర్‌పేట,
విజయవాడ.
ఫోన్ నెం: 74591.
ఈ శీతాకాలానికి సంచలనం కలిగించే మా బహుమతిగా మీరందరు ఒక గ్లాస్ టంబ్లర్ ఉచితం! ఉచితం!
ప్రతి బోని స్కాట్ బాటిల్‌తో (170 ఎం.ఎల్.) తప్పకుండా పొందండి.
నేడే త్వరపడండి.
బోని స్కాట్ విస్కీ
మీరు పొందండి.
... ఇది యింతో ఉత్సాహాన్నిచ్చే నిందుదనం గల విస్కీ ....
స్టాకు అయిపోయేంత వరకు
సర్కారు ఆంధ్రకు మాత్రమే
ఈ బహుమతి యివ్వబడును.
IZRA

వీలునామా నోటీసు

నెం. పి.21ఆ575 సివిల్ కేసునెం.3ఆ75

తెనాలి సబ్‌రిజిస్ట్రారు ఇలాకా సంగం జాగర్లమూడి గ్రామ కావురస్తురాలు పరుచూరు హనుమయ్య గారి భార్య మహాలక్ష్మమ్మ 6—11—1975 తేదీన తన తాలూకు యావదాస్తులను గురించి సంగం జాగర్లమూడి గ్రామం తాలూకు డి. నెం. 187 / 1యు. 0. 83ట్లు కొత్త ప యు 1. 00 న్నూ యడ్లపల్లి గ్రామం తాలూకు డి. నెం. 52 ఎ. యు. 1—20 సెంట్లు డి. నె. 15. 1బి. యు. 0.70 ట్లు తన కుమార్తె కల్లూరి బసవ పూర్ణమ్మ గారి కుమార్తె కాట్రగడ్డ వెంకటేశ్వరరావుభార్య కళ్యాణికిన్నిఅంగలకుదురు గ్రామం తాలూకు డి. నె. 184యు0. 78ట్లు డి. నె. 183ఎ యు 0. 79ట్లు డి. నె. 185—2 యు 1. 41ట్లు డి. నె. 206ఎ యు 0. 43ట్లు శేకూరు గ్రామం తాలూకు డి. నెం. 201. 7యు 0. 54ట్లున్ను తన మనుమరాలు కల్లూరి బసవ పూర్ణమ్మ కుమార్తె రజనీ కుమారికిన్ని తన అనంతరం చెందు లాగు ఒక నీ లు నా మా వ్రా యి ం చి 8—11—75 తేదీన మరణించియున్నదని చెప్పుచు సదరు వీలునామాను సంగం జాగర్లమూడి గ్రామ కావురస్తురాలు శ్రీమతి కాట్రగడ్డ వెంకటేశ్వరరావు భార్య కళ్యాణి 28—11—75 తేదీన శ్రీ తెనాలి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ నిమిత్తమై దాఖలు చేసియున్నారు.

సదరు వీ లు నా మా విషయమై 6—1—1976 తేది పగలు 11 గంటలకు యీ ఆఫీసులో విచారణ జరుగును. సదరు వీలునామా ఉత్పత్తిని గురించి ఆక్షేపణ చేయువారు సదరు వాయిదానాటికి తమకు గల సాక్ష్యాధారములతో స్వయముగా గాని, క్రమమైన వకీలుద్వారాగాని యీ ఆఫీసులో హాజరై ఆక్షేపణలున్న తెలుపుకో వచ్చును. సాక్షులకు సమన్లు చేయించుకోవలసిన ఎడల వాయిదానాటికి పదిరోజులు ముందరగా హాజరై తెలుపు కొనవలెను.

తెనాలి. 28—11—75 | పి. నాగ మల్లేశ్వర రావు, సబ్ రిజిస్ట్రారు.

స్వేచ్ఛతోపాటు బాధ్యతలు: రచయితలకు చవాన్ సలహా

వారే, డిసెంబరు 6: బాధ్యతలమధ్యంచి వ్యక్తిగత స్వేచ్ఛనను విడదీయడంవలన భారతదేశపు స్వాతంత్ర్యపునాదులకే ప్రమాదం కలుగవచ్చునని నిదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ సాహితీపరులను హెచ్చరించారు.

నే డిక్కడ ప్రారంభమయిన మరాఠీ సాహిత్య సమ్మేళనం 51 వ మహాసభకు విచ్చేసిన ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ స్వేచ్ఛ, బాధ్యత ఈ రెంటినీ బలీయమయిన సాధనంగా మేళవింపజేయడానికి ఇంతవరకు గట్టి ప్రయత్నమంటూ జరుగనందుకు విచారం వెల్లడించారు. శ్రీ చవాన్ ఈ మహాసభలకు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా వున్నారు. ఆయన తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"పునర్నిర్మాణక్రమంలో దేశం ఎంతో త్రీవ్రమయిన ఆర్థిక, సాంఘిక సమస్యలను ఎదుర్కొంటూవున్న సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది మన చుట్టూవున్న పరిస్థితులు, చిక్కులు కష్టాలతో సంబంధం పెట్టుకోకుండా వుండడం సాధ్యమా అన్న ప్రశ్న ఉదయించక తప్పదు."

"స్వాతంత్రశకం స్థానే పునర్నిర్మాణశకం ఆరంభమయింది. ఒక నవజాగృతి కానవస్తున్నది ఇంతకాలం అశ్రద్ధ చేయబడుతూ వచ్చిన జనంలో రాజ్యాంగరీత్యా తమకుగల హక్కులు ఏమిటో తెలుసుకునే చైతన్యం ఉదయించింది. యువతరం పాతకాలంపాలైనా, ద్వేష పూరితమయిన సమాజ వ్యవస్థపైన తిరుగుబాటు జరపడం సహజమే. దళిత వర్గాలలో కానవస్తున్న ఈ చైతన్యం ధర్మామీటరులో పాదరసంవలె సాహిత్యంలో స్పష్టంగా కనుపిస్తున్నది. మరాఠీ సాహిత్యం ఈ నూతన వాతావరణానికి దూరంగా ఉండజాలదు."

"గత పదు దశాబ్దాల భారతీయ సాహిత్యంలో ఉదారత, మార్క్సిజం, గాంధిజం చోటు చేసుకున్నాయి. అయితే రూపం ఏదయినా సాహిత్యంలో వ్యక్తీకరణలు కొత్త ఆలోచన దోరణులు కనుపించాలి. సమాజంలో అశాంతిని కనుగొని ఆ పరిస్థితికి యదార్థ కారణాలను వెల్లడి చేయాలి."

"ఇటవ సమావేశమయినవారంతా మహా పండితులు, సాహితీవేత్తలు. మీ అందరి ఎదుట నన్ను గురించి నేను ఒక విమర్శ కునిగా చెప్పుకునే సాహసం నాకు లేదు. అయినా ఆధునిక ప్రజాస్వామ్యంలో కళా, సాహిత్య అభిమానులకు సాహితీ దోరణులను పునఃపరిశీలనచేసే హక్కున్నది."

ప్రఖ్యాత రచయిత్రి కుమారి దుర్గాబాయి భగవత్ అధ్యక్షోపన్యాసమిస్తూ రచయితలు, పండితులు తమ మనోభావాలను వెల్లడి చేయడంలో నిర్భీకత ప్రదర్శించాలని కోరారు. ఈ స్వేచ్ఛకు సంకెళ్ళు, పరిమితులు అంటూ వుండరాదని సూచించారు. కొందరు తమ వ్యక్తిగత శ్రేయస్సు రచయితలు కాంక్షించి ప్రజలలో ప్రచార సాహిత్యం వ్యాప్తికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇది తాత్కాలికంగా వారికి లాభించినా,మున్ముందు వారు తమ సమాజానికే ద్రోహం చేసినట్లు నిర్ధారణ అవుతుందని చెప్పారు. యదార్థం కోసం అన్వేషణ సాగించేవారు చాలా చిక్కులలో కూడిన మార్గాన ప్రయాణించవలసి వుంటుందని తమకు తెలుసునన్నారు బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రండ్ రసెల్ వృద్ధాప్యంలో జైలుశిక్ష అనుభవించవలసి వచ్చిన దృష్టాంతాన్ని ఆయన ప్రస్తావించారు.

సిమెంట్‌నగర్‌లో దొంగతనం ఉదంతం

హైదరాబాద్, డిశంబరు 6 : సిమెంట్ నగరంలో దొంగతనం జరిగింది తమ యింటిలో కాదనీ, పాన్యం సిమెంట్స్ అండ్ మినరల్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ఆఫీసులో నని ఆ కంపెనీ వర్కువల్ మేనేజరు శ్రీ ఎల్. నాగేశ్ గౌడ్ తెలుపుతున్నారు.

తడిసినా వెలిగే అగ్గి పుల్లలు

హైదరాబాద్, డిసెంబరు 6: తడిస్తే అగ్గిపుల్లలు వెలుగుతాయా? నిజం ఇకనుంచి వెలుగుతాయి. నీళ్లలో పడి కొంచెం తడిసినా వెలిగే అగ్గిపుల్లలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. 50 అగ్గిపుల్లల పెట్టె పరిధైనలు మాత్రమే.

మహేందరయ అగ్గిపుల్లల తయారీ పరిశ్రమల సంఘం కార్యదర్శి, 24 సంవత్సరాల యువకుడు శ్రీ టి. ఎస్. ప్రకాశ్ ఇలాంటి అగ్గిపుల్లల తయారీ పద్ధతి కనిపెట్టి వీటిని వ్యాపారపరిధిలో ఉత్పత్తి చేశారు. కదుపులోని నెహ్రూ యువక కేంద్రం ప్రోత్సాహంకూడా ఆయనకు లభించింది. ఇందుకు అయ్యే పెట్టుబడి వ్యయం కూడ, గ్రామోద్యోగ మండలి భరించింది. తడి పీల్చుకునే ఒకరకం రసాయనపదార్థం ఉపయోగించి ఆయన వీటిని సాధించారు. అగ్గిపుల్ల అంచులను అతికించే మందులో ఈ రసాయనం కూడా చేరుస్తున్నారు. అగ్గిపెట్టెలకు రెండు ప్రక్కలా గరుకుగా ఉండే ప్రదేశంపైకూడా ఈ రసాయనం పూత ఉంటుంది. ఈ అగ్గిపుల్లలు మూడు నాలుగు క్షణాలు నీటిలో మునిచినా వెంటనే గీస్తే వెలుగుతాయి. ఈ రకం అగ్గిపెట్టెలు కడపలో ఇప్పటికే అమ్మడం మొదలు పెట్టారు.

జటనగరాల ముదిరాజ మహాసభ కార్యవర్గం

హైదరాబాదు, డిశంబరు 5: నగరాల ముదిరాజ మహాసభ కార్యవర్గానికి ఈ క్రింది వారు కొత్తగా ఎన్నికయినారు. శ్రీయుతులు ఎన్. జి. సి. కేశవులు ముదిరాజు అధ్యక్షుడు, బాబూశంకర్ ముదిరాజు, సి. లక్ష్మయ్య ముదిరాజు, కె. జంగయ్య ముదిరాజు, కె. నరసయ్య ముదిరాజు ఉపాధ్యక్షులు, జె. పురుషోత్తం ముదిరాజు ప్రధాన కార్యదర్శి, బి. రామచంద్రరావు కోశాధికారి, సద్మారావు, శ్రీనివాస సూర్య, బి. ఎస్. గోపాల్, కుమారి సోమావిద్యుల్లత సహకార్యదర్శులు, పి. విజయకుమార్ సంఘటనా కార్యదర్శి.

రుణపథకాల పరిశీలనకు అనంతపురం జిల్లాలో సంఘం

(స్వకీయ విలేకరి)

అనంతపురం, డిశంబరు 6: అభివృద్ధి పథకాలకు అనుగుణ్యంగా బాంకులు రుణ పథకాలు మరించాలని, బలహీన వర్గాలకు సహాయం అందజెయ్యడంలోను, దేశంలో పేదరికాన్ని పారద్రోలడంలోను బాంకుల పాత్ర అతి విశిష్టమైనదని అనంతపురం జిల్లా బాంకు మానేజర్లు, బి. డి. వో. లు, సహకార సంస్థల అధికార్లు సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టరు శ్రీ కె. చక్రవర్తి అన్నారు.

ప్రభుత్వ పథకాలు, బాంకులు ఇచ్చే రుణాలు, వసూళ్ళు మొదలైన విషయాలపై ఈ సమావేశంలో విశదంగా చర్చించి ఈ విషయాలు పరిశీలనకు ఒక సంఘాన్ని నియమించాలని సూచించారు.

జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసే ఈ సంఘం అప్పు దరఖాస్తులను పరిశీలించి, వాటిని మంజూరు చెయ్యడంతోను, తిరిగి వసూలు చేయడంలోను తగిన చర్యలు తీసుకొంటుంది. ఈ సంఘంలో జిల్లా కలెక్టర్, బాంకర్లు అధికారులు, అధికారులు వుంటారు.

బాంకులకు, రుణం తీసుకునేవారికి ఈ సంఘం ఎంతయినా ఉపయోగకరంగా వుంటుందని పలువురు ప్రశంసించారు.

పట్టాల పంపిణీ

రాయదుర్గం తాలూకా రేకట్ల గ్రామంలో 36 మంది పేద కుటుంబాల వారికి గ్రామ సర్పంచ్ శ్రీ బి. రంగన్న బంజరు భూములను పంచిపెట్టారు. సభకు సెమన్ను జడ్జి శ్రీ నారాయణస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ రమణ ప్రసంగించారు. శ్రీ సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

అభినందన సభ

స్థానిక జీవిత భీమా సంస్థవారు ఏర్పాటు చేసిన అభినందన సభకు హైదరాబాదు డివిజనల్ మానేజరు శ్రీ కె. వి. కృష్ణ, ఉద్యోగిత అధికారులు, జనరల్ మానేజరు శ్రీ ఏ. రామ మోహన్ అధిగా విచ్చేశారు. భాంచి మానేజరు శ్రీ ఎస్. అబ్దుల్ భాషర్ స్వాగతం చెప్పారు.

ఎక్కువ న్యాపారం చూపించి ఉత్తమ బహుమతి పొందిన డివిజన్ అధికారులు శ్రీ కె. రామ మోహన్ శ్రీ ఎ. రాజు మొదలగువారు బహుమతులు పొందారు. భాంచి మానేజరు శ్రీ ఎస్. అబ్దుల్ భాషర్ స్వాగతం చెప్పారు.

ఎక్కువ న్యాపారం చూపించి ఉత్తమ బహుమతి పొందిన డివిజన్ అధికారులు శ్రీ కె. రామ మోహన్, ఏజెంట్లలో ఉత్తమ బహుమతి గ్రహించిన శ్రీ ఇ. సూర్యనారాయణ సెట్టిని సభలో అభినందించి బహుమతులు అందించి పెట్టారు.

శ్రీయుతులు శ్రీరాములు, మీర్ ఇనరుల్ హుసేన్ ప్రసంగించారు. శ్రీయుతులు శ్రీధరులు, కృష్ణమూర్తి, సుబ్బరుయ్యసాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఎస్. వి. వి. ఎస్. గుప్త వందన సమర్పణ చేశారు.

గిరిజన సహకార సంస్థలో జరిగిన లోపాల పరిశీలన

హైదరాబాదు, డిశంబరు 6 : గిరిజన సహకార సంస్థలో జరిగిన లోపాలను పరిశీలించడానికి రాష్ట్ర శాసనసభ్యులతో ఏర్పాటు చేయబడిన సంఘం ఈనెల 12, 13, 14 తేదీలలో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పర్యటిస్తుంది. ఈ సంఘం గిరిజన ప్రాంతాలను దర్శించి, అక్కడి విషయాలను అక్కడే తెలుసుకొంటుంది.

ఈ సంఘ సభ్యులు రాజమండ్రి, రంపచోడవరం, మారేడుమిల్లి, కే. ఆర్. పురం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెంలను దర్శిస్తారు. సర్వశ్రీ యం. నారాయణరెడ్డి, పి. సన్యాసిరావు, భీమరావు, టి. చిట్టినాయుడు, శ్రీమతి జె. ఈశ్వరీబాయి యీ సంఘంలో సభ్యులుగా వున్నారు.

అనంతపురంజిల్లా వెంకటరెడ్డిపల్లిలో ప్రధానమంత్రి జన్మదినోత్సవంనాడు సర్పంచి శ్రీ సి. నారాయణరెడ్డి శ్రీమతి ఇందిరాగాంధి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

కర్నూలులో శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి షష్టి పూర్తి మహోత్సవం విశేషాలు

కర్నూలు, డిశంబరు 6 : శ్రీ సుబ్బారెడ్డి నిరాడంబరుడు, సామాన్యరైతు కుటుంబంలో జన్మించిన నిగర్వి. ఆర్థిక కార్యక్రమం అమలుకు ఆయనలాంటి నిస్వార్థ పరులు పూనుకున్నప్పుడే కార్యక్రమం సఫలం అవుతుంది. రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెసు కార్యకర్త 20 అంశాల కార్యక్రమాన్ని ప్రచారం చెయ్యాలి. కార్యక్రమం రాష్ట్రంలో ప్రతి పొయిదిని ఆకర్షించేలా చెయ్యాలి' అని ప్రముఖ రాజకీయవేత్త, శాసనసభ్యుడు అయిన శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి షష్టి పూర్తి మహోత్సవానికి అధ్యక్షత వహించిన ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

షష్టి పూర్తి సందర్భంగా శ్రీ సుబ్బారెడ్డిని స్వగృహం నుండి వేళ తాళాలతో బహిరంగ సభ వద్దకు తోడ్కొని వచ్చారు. ఆయన వేదికను అలంకరించగానే శ్రీయుతులు చైతన్యులు, గురుమూర్తి శాస్త్రి వేదోక్తంగా పూజలు చేశారు. శ్రీయుతులు విజయరాఘవులు, ఎం. ఎస్. ఎస్. శర్మ, రాధాకృష్ణ మూర్తి, అనుమంచి వెంకట శేషయ్య పంచరత్నాలు చదివారు. షష్టి పూర్తి ప్రత్యేక సంచికను రాష్ట్ర శాసన మండలి అధ్యక్షుడు శ్రీ నిరతి వెంకట సుబ్బయ్య ఆవిష్కరించారు.

శ్రీ సుబ్బారెడ్డి సేవ మార్గ దిగ్ధక పని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు అన్నారు.

వ్యవసాయ శాఖమంత్రి శ్రీ బావ్వాది పాపయ్యదొర సభకు ప్రారంభోత్సవం చేస్తూ, శ్రీ రెడ్డి పిర్టీలు మారకుండా ప్రజా సేవ చేస్తున్న ప్రముఖ వ్యక్తుల్లో ఒకరు అని ప్రశంసించారు.

'శ్రీ సుబ్బారెడ్డి నిష్కలంకమైన జాతీయవాది, అని ఎక్సయిజుల శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి అన్నారు.

'శ్రీ సుబ్బారెడ్డి పరువుల్లో ఆశ పడని నిరాడంబరుడు. రాష్ట్ర కాంగ్రెసు అధినేతగా పుంటి పలిసిన వ్యక్తి, అని మత్స్యశాఖ మంత్రి శ్రీ దామోదరం మునిస్వామి అన్నారు.

రాష్ట్ర పంచాయితీ రాజ సంస్థ అధ్యక్షుడు శ్రీ డి. యతిరాజారావు, పార్లమెంటు సభ్యుడు, శ్రీ ఎస్. పి. వెంగళ్ళ రాయుడు, విజయ శ్రీ భూమణి, ఎస్. వి. సుబ్బారెడ్డి, ఎం. శేషన్న, కె. ఎం. మాదన్న, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎల్. అబ్దుల్ రెహిమాన్ ఖాన్, ఆళ్ళగడ్డ సమితి అధ్యక్షుడు శ్రీ పి. పి. తిమ్మారెడ్డి మొదలైన వారు ప్రసంగించారు.

సభారంభంలో డా. పి. నారాయణ రెడ్డి కావ్యగానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. లక్ష్మణరావు సందేశాలు చదివారు. షష్టి పూర్తి మహోత్సవ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి స్వాగతం పలుకగా. శ్రీ ఎం. వేణుగోపాల్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాద్

హైదరాబాదు, డిసెంబరు 6 :—

బంగారం తులం రూ.	623—00
వెండి 1 కిలోగ్రాం	1150—00
10 గ్రాములు	12—00

బొంబాయి, కలకత్తాలు

బొంబాయి, డిసెంబరు 6:

స్టాండర్డ్ బంగారం(రెడి)రూ.	549—00
వెండి (రెడీ)రూ.	1120—00
కలకత్తా—వెండి (రెడీ)రూ.	1130—00

బొంబాయి

నూనెగింజల మార్కెట్

ఈ రోజు ఓపెనింగు ధరలు ఇవ్వబడ్డాయి

ఆముదం గింజలు	—
1976 (ఏప్రిల్)	160—50
తవిత గింజలు	—
1976 (ఏప్రిల్)	206—00

పుస్తకములు

హోమియోపతి సారూప్యౌషధముల శాస్త్రం
1. భా. ఏవ్యాధికి ఏఔషధము సూచించును.
2. భా. ఔషధము యొక్క గుణవర్ణన.
3. భా. వ్యాధులకుఉపయోగించుఔషధములు.
వెల: రు. 10—00 పోస్టేజి అదనము.
బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు—1

విద్యా విషయము

బాల సేవిక ట్రైనింగ్ కోర్సు గుంటూరు.
10వ తరగతి పాసైన 18—30సం. ల వయస్సుగల స్త్రీలకు బాల సేవిక ట్రయినింగ్ కోర్సు గుంటూరులో ప్రారంభించబడనున్నది. ఈ ట్రైనింగ్ పాసైనవారు బాల్వాడీ, శిశుసైవరీ టీచర్లుగా పని చేయుటకు అర్హతను కలిగి ఉందురు. ఏదైనా పనిచేయుచున్న సంస్థల ద్వారా రికమెండ్ చేయబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. దరఖాస్తులు తేది 20—12—1975 లోగా కార్యదర్శి, బాలానంద కేంద్రం, పట్టాభిపురం, గుంటూరు—4 కు పంపవలెను,
బి. కె. విశ్వేశ్వరరావు, సెక్రెటరీ.

ప్రకటన

ఇందు మూలమున సమస్త జనులకు తెలియ జేయడ మేమనగా నా మొక్కిలు శ్రీ కనిగిరి బుచ్చయ్య,భువనగిరి నివాసి,అన్నల గురించి వారి కుమారుడైన శ్రీ కిష్టయ్య తన వకీలుద్వారా విశాలాంధ్ర 28. 11. 1975 తేదీ పత్రిక, 3వ పేజీలో ప్రచురించిన ప్రకటన పట్ల విరుద్ధమైనది. నందనంలోవున్న భూమి 6 సంవత్సరముల క్రితంఅమ్మబడింది. ఆ ప్రకటనలో తెలుపబడిన చాడలోఉన్నభూమి మరియు ఇల్లు నామొక్కిలు స్వార్జితమైనది. మిగతా భువనగిరిలో ఉన్న ఇల్లు మరియు కోదాడులో ఉన్నభూమి నామొక్కిలు భార్యకు చెందిన స్త్రీ ధనం. కావున సదరు అస్తుల విక్రయము చేయుటకు నా మొక్కిలుకు సర్వాధికారము లుండును. సదరు అస్తుల విక్రయమునకు ఎవరైనా అటంకపరచిన యెడల వారు చట్టరీత్యా క్రిమినల్, సివిల్, చర్యకు బాధ్యులగుదురు.
కాశీనాథ్, ఎం. ఏ. ఎల్. ఎల్. బి., అడ్వకేటు 3—3—544,కుతిబిగుడ,హైదరాబాదు27

హైదరాబాద్ జిల్లాలో కిరసన్ టోకు చిల్లర ధరలు

హైదరాబాదు, డిశంబరు 5 : హైదరాబాద్ జిల్లాలో చేవెళ్ల, వికారాబాద్, తాండూరు తాలూకాలకు కిరసన్ ధరలను క్రింది విధంగా నిర్ణయించినట్లు జిల్లాకలెక్టరు ఒక ప్రకటనలో తెలియజేశారు:
చేవెళ్ల : టోకు ధర లీటరు రు. 1.25 పైసలు. చిల్లర ధర రు. 1.30 పైసలు. వికారాబాద్ : టోకు ధర రు. 1.26 పైసలు. చిల్లర ధర రు. 1.31 పైసలు.తాండూరు: టోకు ధర రు. 1.27 పైసలు. చిల్లర ధర రు. 1.32 పైసలు.
కిరసనాయిల్ డబ్బాలలో పోయడానికి అదనపు వార్జీలు తీసుకోరాదు.

పుస్తకములు

మీవద్ద విద్యార్థులకు కావలసిన అన్ని రకముల పుస్తకములు, నోట్సు, గైడ్సు జనరల్ బుక్సు దొరుకును. మీకు కావలసిన బుక్స్‌కై రిప్లయి కార్డు వ్రాయండి!
K.C.Book Depot, Bhimavaram.

మరణం

శ్రీ పి. శేషగిరం వెట్టి (పార్టనర్ పి. శేషగిరం అండ్ బ్రదర్స్, మద్రాస్—1) రేపటి—12—75 మ. 3—45 గంటలకు స్వర్గస్థులైనారు. వారి అంత్యక్రియలు అనంతపురం శాంతి నొసగుగాక.
ఇట్లు: దుఃఖమునమ్మకొల్పిన కుటుంబసభ్యులు

తప్పక చూడండి!!
గుంటూరు-జ్యోతిమహాల్లో
నటసామ్రాట్ పద్మశ్రీ
అక్కినేని నాగేశ్వరరావు నటించిన
సమాజాల జానపద చిత్రరాజం!
మాయలమారి
అంజలి, ముక్కామల, శివరాం,
నల్ల రామమూర్తి మొదలగువారు.
—పద్మ విజయ రిలీజ

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యమహాన్ప్రయోగం, అంగవిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, తక్కువష్టము, నపుంసకత్వము, హిస్టీరియా, చర్మ వ్యాధులు పోస్టుద్వారా కూడా చికిత్సచేయబడును.

పరిబీజం(బుడ్డి), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా. రండి.
డా: దేవర,పోస్ట్:551,మార్కాపురగుడివద్ద,తెనాలి
బ్రాంచి:9—డి. శివాజీస్ట్రీట్,మద్రాస్—17.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ర

అటామిక్ ఎనర్జీ డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం: CEG 251/75

కాల్పాకం, రీయాక్టర్ రీసర్చి సెంటర్‌నందు రేడియో కెమిస్ట్రీ లేబరేటరీ భవనము నిర్మించుటకుగాను, ఇండియా ప్రెసిడెంటు తరపున చీఫ్ ఇంజనీరు (సివిల్) డిపార్టుమెంటు ఆఫ్ అటామిక్ యెనర్జీ ప్రాజెక్టు, కన్‌స్ట్రక్షన్ ఆఫీసు, కాల్పాకం, 603102, చెంగల్పట్టుజిల్లా, తమిళనాడు—వారిచే సీలుచేసిన టెండర్లు తేది 28—1—76 నాడు సా. 3 గంటలవరకు దాఖలుచేసికొనబడి, అదే దినమున సా. 4 గంటలకు తెరువబడును. ఎస్టిమేటు విలువ రు. 59.00 లక్షలు. ధరావత్తు సొమ్ము రు. 20,000. పనిపూర్తిచేయుటకు కాలపరిమితి 24 నెలలు. సెక్యూరిటీ డిపాజిట్టు రు. 1,00,000. టెండరు డాకుమెంట్లు పొందగోరువారు, వ్రాతమూలకము అయిన అభ్యర్థనద్వారా పని దినములలో యేనాడైననూ, తేది 29 డిసెంబరు 1975 నుండి తేది 20 జనవరి 1976 వరకు సెట్టు ఒకటికి రు. 104 వంతున లాభముగా లేక మానియార్డరుగా చెల్లించి, అకౌంట్సు ఆఫీసరు, రీయాక్టరు రీసర్చి సెంటర్, కాల్పాకం—603102 వారినుండి పొందవచ్చును. davp 645(296)/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అమ్మకపు నోటీసు

Rc. No. 7949/75 - N 10 Dt. 1-12-1975

1975—76 సంవత్సరమునకు నిజామాబాదు ఫారెస్ట్ డివిజన్‌లో శాఖవారిచే పడగొట్టిన, మార్చబడిన మరియు కూపులలో పేర్చబడిన వంటచెరకు అమ్మకము

ఇందు మూలముగా యావన్మందికీ తెలియ జేయడ మేమనగా 1975—76 సంవత్సరమునకు నిజామాబాదు ఫారెస్టు డివిజనులో శాఖవారిచే పడగొట్టిన, మార్చబడిన మరియు కూపులలో పేర్చబడిన వంట చెరకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, నిజామాబాదు వారిచేగాని, లేక వారిచే అధికారము పొందిన ఎవరైనా ఇతర అధికారులచేగానీ నిజామాబాదు నందు గల డివిజనల్ ఫారెస్టు ఆఫీసరువారి కార్యాలయమునందు 22—12—1975వ తేదీ ఉదయం 11 గంటల నుండి బహిరంగ అమ్మకములు జరుపబడును. అవసరమైనచో ఆ తరువాత రోజులలో గూడా అమ్మకములు కొనసాగును.

రేంజిపేరు	పడ గొట్టబడిన వరుసల పేరు మరియు కూపు నెంబర్లు,	సరుకు వివరణ	అమ్మకమునకు ఉంచబడిన వంటచెరకు సుమారు పరిమాణము క్యూబిక్ మీటర్లలో
1	2	3	4
నిజామాబాదు.	ఎల్లం కుంట సి. నెం: XXX	వంట చెరకు.	464
—డిటో—	టెక్మండ్. సి. నెం: XXVI	వంట చెరకు.	290
—డిటో—	మల్లారం సి. నెం: XXVIII	వంట చెరకు.	30
బస్వ వాడ	నర్సుల్లాబాదు సి. నెం: XXX	వంట చెరకు.	1034
—డిటో—	బొమ్మన్‌దేవర్లి సి. నెం : XXX	వంట చెరకు.	484
—డిటో—	ఇబ్రహీం పేట. సి. నెం : XXX	వంట చెరకు.	986
కమ్మర్‌పల్లి	బషీరా బాద్ సి. నెం : XXVII	వంట చెరకు.	214
—డిటో—	వేములకుర్తి. సి. నెం : XXIV	వంట చెరకు.	22
—డిటో—	మర్రిమడ్ల సి. నెం: IV	వంట చెరకు.	464
—డిటో—	గోదావరిబలాండ్స్. సి. నెం: XXVI	వంట చెరకు.	204
—డిటో—	గోదావరిబలాండ్స్. సి. నెం: XXVII	వంట చెరకు.	90

2. ఈ కార్యాలయములో నెం: 7949/75 N: 10, తేది 1—12—1975 తో జారీ చేయబడిన అమ్మకపు నోటీసులోని షరతుల ప్రకారం అమ్మకములు జరుపబడును.

3 అమ్మకముల యొక్క షరతుల వివరములు స్వయముగా డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, నిజామాబాదు లేక ఆయా రేంజి ఆఫీసర్లనుండి అన్ని పనిదినములందు ఉచితముగా పొందవచ్చును.

టి. నాగభూషణం, I F.S.
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు.
నిజామాబాదు.

DIPR No. 1492/Advt/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అమ్మకము నోటీసు

Rc No. 7949/75 N-10 Dt, 1 12.1975

1975—76 నందు డిపార్టుమెంటువారిచే సిద్ధపర్చి నిజామాబాద్ ఫారెస్ట్ డివిజన్‌నందు గల ప్రభుత్వ కలప డిపోలలో పేర్చి వుంచబడిన కలప, గడలు మరియు వంటచెరకు అమ్మకములు.

డిపార్టుమెంటువారిచే సిద్ధపర్చబడిన కలప, గడలు, వంట చెరుకును డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, నిజామాబాద్ వారిచేగాని లేక వారిచే అధికారము పొందిన మరి యే అధికారిచేగాని ఆ యా ప్రభుత్వ కలప డిపోలలో వాని ఎదురుగా తెలుపబడిన తేదీలలో ప్రతిదినము ఉదయము 11 గంటలకున్ను మరియు అవసరమైనయెడల మరునటి దినములందున్ను అమ్మకములు జరుపబడునని యావన్మంది ప్రజల ఎరుక నిమిత్తము యీ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. ఈ కలప సామగ్రి లాట్లవారీగా విక్రయింపబడును.

ప్రభుత్వ కలప డిపో పేరు	కలప వివరములు	కలప మరియు వంట చెరుకు సుమారు పరిమాణము	అమ్మకపు తేదీ
1	2	3	4
1. గవర్నమెంటు టింబరు డిపో ఇబ్రహీంపట్నం మెట్‌పల్లి తాలూకా, కరీంనగర్ జిల్లా,	గడలు మరియు కలప (టేకుఅండ్ తదితరములు)	40.12 ఘ.మీ.	16—12—75
2. గవర్నమెంటు టింబర్ డిపో, ముదోలి, (నుండి సాదక్) ఎల్లారెడ్డి తాలూకా, నిజామాబాద్‌జిల్లా.	గడలు—కలప (టేకు—తదితరము) వంటచెరుకు	782 గడలు 17.222 ఘ.మీ. కలప 27 ఘ.మీ.	17—12—75 నుండి ప్రతి నెల 17వ తేదీ
3 గవర్నమెంటు టింబరు డిపో, వర్ని	గడలు—కలప (టేకు, తదితరము) వంటచెరుకు	3329 గడలు 16.773 ఘ.మీ. కలప 102 ఘ.మీ.	19—12—75 నుండి ప్రతినెల 19వ తేదీన
4. గవర్నమెంటు టింబరు డిపో, నరసింగపల్లి, (నిజామాబాద్ తాలూకా మరియు జిల్లా)	గడలు మరియు కలప (టేకు—తదితరము) వంటచెరుకు	284 గడలు 100 ఘ.మీ 30 ఘ.మీ	20—12—75 నుండి ప్రతినెల 20 తేదీన
5. గవర్నమెంటు టింబరు డిపో కోనసముందర్ (ఆర్మూరు తాలూకా నిజామాబాద్ జిల్లా)	గడలు మరియు కలప (టేకు—తదితరము)	167.332 ఘ.మీ.	23—12—75
6. గవర్నమెంటు టింబరు డిపో, కోరట్ల (మెట్‌పల్లి తాలూకా, కరీంనగర్‌జిల్లా)	గడలు మరియు కలప (టేకు—తదితరము)	430 ఘ.మీ.	24—12—75 నుండి ప్రతినెల 24వ తేదీన
7. గవర్నమెంటు టింబరు డిపో, పుద్రంగి (మెట్‌పల్లి తాలూకా, కరీంనగర్ జిల్లా)	గడలు మరియు కలప (టేకు—తదితరము)	134.61 ఘ.మీ.	27—12—75

2. ఈ వేలములన్నియు యీ ఆఫీసునుండి పై నెంబరున తేదీ 1—12—75 వాడు జారీ చేయబడిన సేలు నోటీసునందరి షరతులకు లోబడి యుండగలవు.

3. అమ్మకపు షరతులకు సంబంధించిన పూర్తి వివరములు పొందగోరువారు, వానిని డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, నిజామాబాద్‌నుండి లేక ఆ యా రేంజి ఆఫీసర్లనుండి పొందవచ్చును.

టి. నాగభూషణం, I. F.S.,
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్,
నిజామాబాద్

DIPR No. 1494/Advt/75



కదిరిలో తాయి సూర్యనారాయణ ప్రభుత్వ డిగ్రీకాలేజి ప్రారంభోత్సవంలో డిప్‌టిపి శ్రీ లగిశం వీరప్ప ఉపన్యసించిన దృశ్యము. స్థానిక శాసనసభ్యుడు శ్రీ సి. నారాయణరెడ్డి హిందూపురం శాసనసభ్యుడు, బి. సోమశేఖర్, ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, జిల్లా కలెక్టరు చక్రవర్తి, జిల్లానరిషన్ చేర్మెన్ శ్రీ జి. నరిశిరెడ్డి వేదికపై ఆసీనులయి ఉన్నారు.

కరుణానిధిప్రభుత్వంబర్తరఫుకు సత్యవాణిముత్తు డిమాండ్

న్యూఢిల్లీ, డిశంబరు 6: తమిళనాడు ప్రభుత్వాన్ని బర్తరఫు చేయాలని తాత్పర్యట్టూర్ మున్నేట్రకజగం టి. ఎం. కె. డిమాండ్ చేసింది. డి. ఎం. కె. నుండి చీలిపోయిన టి. ఎం. కె. ప్రధానకార్యదర్శి, మాజీమంత్రి శ్రీమతి సత్యవాణిముత్తు, పార్టీ అధ్యక్షుడు శ్రీ శివశంకరన్ తదితరులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని రాష్ట్రంలోని షెడ్యూల్డుకులాల, తెగల నిమిత్తం కేంద్రం కేటాయించిన నిధులను కరుణానిధి ప్రభుత్వం వినియోగించుకోనందున ఈ చర్య తీసుకోవాలని కోరారు.

అంతేగాక ప్రధాని ప్రతిపాదించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని తమిళనాడులో కేంద్రప్రభుత్వపు ప్రత్యక్ష అజమాయిషీలో అమలు జరపాలనికూడా వారు కోరారు.

షెడ్యూల్డుకులాలవారికీ, తెగలవారికీ, షెడ్యూలు కులాలలోని హరిజన క్రైస్తవులకూ ప్రత్యేక సంక్షేమనిధి ఏర్పాటు చేయాలనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని షెడ్యూలు కులాల తెగల ఉద్యోగుల సంఘాలకు కార్మిక సంఘాల హోదా యివ్వాలనీ వారు ప్రధానిని అర్థించారు.

శ్రీమతి గాంధితో తాము తమిళనాడు రాజకీయ పరిస్థితిని గురించీ, వారి జనులపట్లను గురించీ చర్చించామని శ్రీమతి ముత్తు పత్రికలవారితో అన్నారు. తమపార్టీ, ప్రధానమంత్రికి పూర్తిమద్దతు యివ్వగలదని కూడా ఆమె ప్రకటించారు.

తమిళనాడులోని నీలగిరి సేలం, కోయంబత్తూరుజిల్లాలో నెట్టివాకిరి పద్ధతి పరమ ఘోరంగా కొనసాగుతున్నదనీ దానిని అరికట్టటానికి రాష్ట్రప్రభుత్వం ఏ చర్యతీసుకోలేదనీ శ్రీమతి ముత్తు అన్నారు. తమపార్టీకి 50వేల సభ్యత్వం వుందనీ, సమానాభిప్రాయంగల ఎ.డి.ఎం.కె. తో పొత్తు వుందనీ ఆమె ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

మందుల అమ్మకంలో అక్రమాలు : జాగలమర్రి

హైదరాబాదు, డిశంబరు 5: కర్నూలు జిల్లా జాగల మర్రిలోని సయ్యద్ మెడికల్ ఎంపోరియం వారు బిల్లులు లేకుండా మందుల అమ్ముతున్నందుకు దీర్ఘకాలిక డ్రగ్స్‌కంట్రోలరు ఈ షాపులో అమ్మకాన్ని 30 రోజుల పాటు సస్పెండు చేశారు.

లతీఫ్‌పూరికి చెందిన విజయా మెడికల్ స్టోర్స్‌వారు బిల్లులులేకుండా, రిజిస్టర్లో రాయకుండా, శాంపిలు మందులు అమ్ముతున్నందుకు షాపులో అమ్మకాలను 15 రోజుల పాటు సస్పెండు చేశారు.

నంద్యాల లారీ ఓనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఇట్టుగం తమ సంఘం తరపున రు. 1,116 లకు ఒక చెక్కును ప్రధాని జాతీయ సంక్షేమనిధికిగాను సబ్‌కలెక్టరు శ్రీ ప్రియదర్శి దాసుకు అందచేసిన దృశ్యం.

విజయవాడ ఒంగోలు రైలు మార్గ విద్యుదీకరణ

విజయవాడ, డిశంబరు 6 : విజయవాడ—ఒంగోలు సెక్షన్ రైలుమార్గాన్ని విద్యుదీకరణ చేసే పనికి— పైన కరెంట్ తీగలు వేసేందుకు స్తంభాలు నాటే పనికి 4వ బాపట్లలో రు.మ. రైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎన్. రాజన్ ప్రారంభోత్సవం జరిపారు.

ఒంగోలు—గూడూరు సెక్షన్‌లో యీపని పూర్తయింది. మద్రాసు—గూడూరు సెక్షన్‌లో దక్షిణ రైల్వేవారు యీ పనిని చేపట్టారు. మద్రాసు— విజయవాడ రైలుమార్గం విద్యుదీకరణను 1978 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యం.

నిడుబ్రోలు రైల్వేస్టేషన్‌లో కలర్ సిగ్నలింగ్ పరికరాలకు ఆచార్య రంగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా శ్రీ కె. ఎన్. రాజన్ మాట్లాడుతూ నిజయవాడ—ఒంగోలు, ఒంగోలు— గూడూరు సెక్షన్‌లోని 27 రైల్వేస్టేషన్‌లలో కలర్ సిగ్నలింగ్ పద్ధతి ప్రవేశపెట్టబడుతుందన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ వెనుకబడిన తరగతుల విభాగం జిల్లా కన్వీనర్ల సమావేశం

హైదరాబాదు, డిసెంబరు 6: ఈనెల 11వ తేదీ ఉదయం పది గంటలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయము, గాంధిభవనంలో, హైదరాబాదులో వెనుకబడిన తరగతుల విభాగపు జిల్లా కన్వీనర్ల సమావేశము జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సభను ప్రారంభిస్తారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ అధ్యక్షత వహిస్తారు. జిల్లా కన్వీనర్లు, ఆహ్వానితులైన వివిధ సంఘాల నాయకులు తప్పక రావాలని కన్వీనరు శ్రీ తులాబందుల నాగేశ్వరరావు వ్రాస్తున్నారు.

దేశవ్యాప్తంగా సాయుధబలాల పతాకదినోత్సవం

న్యూఢిల్లీ, డిశంబరు 6: దేశంలో నిన్న సాయుధ బలాల పతాక దినోత్సవం జరిగింది. వాలంటీర్లు నగరాలు, పట్టణాలు, గ్రామాలలో తిరిగి సైనికుల సంక్షేమానికి విరాళాలు వసూలుచేసి, పతాకాలను పంచిపెట్టారు.

ఢిల్లీలో స్త్రీ వాలంటీర్లు, సైనికుల భార్యలు ముగ్గురు నలుగురు వంతున బృందాలుగా వెళ్లి, ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ ఆర్. ఎన్. మిశ్రా, రక్షణ ఉపమంత్రి శ్రీ జి. బి. పట్నాయక్, సేనాధిపతి జనరల్ టి. ఎన్. రైనా తౌరాదధిపతి అడ్మిరల్ ఎస్. ఎస్. కొహ్లి, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ డి. ఆర్. కొహ్లి, తదితరులకు పతాకాలు బహూకరించి, నిధి వసూలు చేశారు.

పంచాయతీరాజ్ సంస్థల్లో ముఖ్యమంత్రి చిత్రపటం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6 : ఈనెల 10వ తేదీకి శ్రీ జలగం వెంగళరావు ముఖ్యమంత్రి పదవీబాధ్యతలను స్వీకరించి, రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని, పంచాయితీలు, పంచాయితీరాజ్య సంస్థలు, ఉన్నత పాఠశాలల వారు, ఆయన చిత్రపటాన్ని తమ కార్యాలయాల్లో ఆవిష్కరించవలసిందిగా రాష్ట్ర పంచాయితీరాజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎతిరాజారావు ఒక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పంచాయితీరాజ్య రజతోత్సవాలు 1976 అక్టోబరు వరకు కొనసాగుతాయని, శ్రీ వెంగళరావు రాష్ట్ర పంచాయితీరాజ్య మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాబట్టి, ఆ సంస్థలు ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించుకొనడం సమంజసంగా వుంటుందని, శ్రీ యతిరాజారావు పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీరాజ్య మండలి పంచాయతీ సంస్థలకు ముఖ్యమంత్రి చిత్రపటాన్ని సన్నలు చేస్తుందని, 10వ తేదీన ఆవిష్కరించాలని శ్రీ యతిరాజారావు తెలియజేశారు.

అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాలలోను, కాంగ్రెస్ సంఘాలు ఈనెల 10వ తేదీన బహిరంగ సభలు జరిపి, రెండేళ్లుగా శ్రీ వెంగళరావు ఆయన మంత్రివర్గ సహచరులు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చేసిన సేవలకు కృతజ్ఞత తెలపాలని, పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకట్రావయ్య ఒక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

FCI

డీలర్లు కావలెను

మా ఫెర్టిలైజర్ల వ్యాపారము చేయుటకు తగిన వసతులు గలిగియుంటూ యిందులో ఆసక్తి గల వ్యక్తులు, పూర్తి వివరములతో దరఖాస్తు ఫారమునకై మాకు తేది 31—12—1975 నాడు లేక అంతకు ముందుగా తమ అభ్యర్థనలు చేరునట్లు పంప గోరడమైనది.

రీజనల్ మేనేజర్.
ఫెర్టిలైజర్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్
5—10—173 ఫతే మైదాన్ రోడ్,
హైదరాబాద్—500004. (ఏ. పి.)

LEARN RADIO AT HOME

ఇంటి వద్ద రేడియో నేర్చుకొనండి.

రేడియో ఇంజనీరింగ్‌లో కొద్ది కాలపు కోర్సు. కోర్సు వ్యవధి 8 నెలలు (టూత్రీ కోర్సు—కోర్సు కాలము 3 నెలలు.)

అసైన్‌మెంట్ పద్ధతి పోస్టల్ టూషన్.

IREE వారి ఇంజనీరింగ్ పట్టభద్రులు, ప్రాక్టికల్ ఇంజనీర్ల పర్యవేక్షణలో అభ్యసించి వచ్చు నూచిపోవుచుండుట. ముఖ్యమైన తొమ్మిదింటిలో ఖాళీగా వున్నవి. ఇంజనీరింగ్ కోర్సుల ముఖ్యాంశములలో కొన్ని ప్రతి ఒక్కరు ఒక రేడియోను నమకూర్చవలసియుంటుంది. కాగా IREE వారు రేడియో కిట్, ట్రాన్సిస్టర్ కిట్, పాఠ్య పుస్తకములు, పనిముట్లు, స్టాక్ ఇన్‌స్ట్రక్షన్ పాఠ్యములతో అమ్మబడిన నోట్సు పగైరా సమస్తము చేకూరును. ఇతర వివరములకు ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములకొరకు 5రిపైసల పోస్టల్ స్టాంపులు పంపగలరు. దిగువ అడ్రసుకు వ్రాయండి.

Principal, IREE,
Southend Road. Bangalore - 4.

IREE

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

శ్రీ ఆండాళ్ కల్యాణ వేదిక

మీ బిడ్డల, బంధుమిత్రుల బిడ్డల వివాహాది శుభకార్యములు చేయదలచుకొన్న శ్రీ అండాళ్ నిలయములోని వసతులను ఒకసారి దర్శించండి. అత్యంత ఆధునికమైన వసతులతో, విశాలమైన ఆవరణలో సాగలేని వంట ఏర్పాటులతో, ఒకేసారి మూడు వందలమంది కూర్చుని భోజనము చేయగలిగేటటు వున్న పెద్ద హాలు అందరికీ నచ్చేటట్లు వున్నది.

శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ వేంకటేశ్వరస్వామి శ్రీ అండాళ్ అమ్మవారి సన్నిధానములో అందరి ఆనందము కొరకు కల్యాణాదిక ఏర్పాటు చేయబడినది. వివరములకు ఒకసారి యీ క్రింది చిరునామాను సంప్రదించండి.

శ్రీ ఆండాళ్ నిలయము
ఫోన్ నెం : 59050.
నెం. 16-11-763, బిల్‌సుక్‌నగర్ 2,
హైదరాబాదు—36.

వివాహములు

మీ పిల్లల వివాహము ఒక సమస్యా? దానిని మాకు వదిలివేయండి. మా సంస్థలో సభ్యులుగా చేరండి. వివరములకు :
Marriage Links, Patamata, Vijayawada 6. Phone: 86.358.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, (సెకండ్ ఫ్లోర్)3/186. పటౌంట్ రోడ్, మద్రాసు— 600002.

రేడియో అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్

15—2—34, గౌలిగూడా మజీద్, హై. (టెలిఫోన్ ఎక్స్ఛేంజి ప్రక్కన)
I.T.E.S. & C and G డిప్లొమా సర్టిఫికేషన్ అండ్ రెజిస్ట్రేషన్ కోర్సులకు సరియైన శిక్షణ ఇవ్వబడును.
చేరుటకు చివరి తేది 15—12—75
నోట్: — అమ్మాయిలకు ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వబడును.

భారత ప్రభుత్వము

రిక్రూట్‌మెంట్ - అప్రెంటిసెస్ ఇ ఎమ్ ఇ 1976

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లకోర్‌లో ఈ క్రింది వృత్తులకు అప్రెంటిస్‌లను రిక్రూట్ చేస్తున్నారు:—

ఎ. ఆర్మరర్, బి. ఎలక్ట్రీషియన్, సి. ఫిట్టర్, డి. ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, ఇ. టెలి కమ్యూనికేషన్ మెకానిక్, ఎఫ్. టర్నర్ అండ్ వెహికల్ మెకానిక్.

శిక్షణ కాలము:— భోపాల్‌లోని ఇ.ఎమ్.ఇ. అప్రెంటీసెస్ ట్రైనింగ్ స్కూల్‌లో మూడు సంవత్సరాలు (ఆరునెలల వంతున ఆరు టర్ములు)

వయోపరిమితులు: 1976 మార్చి 27 నాటికి 15 నుంచి 17½ సంవత్సరాలమధ్య.

శరీర ప్రమాణాలు:— ఎత్తు 152 సెం.మీ. మామూలుగా బరువు 71 సెం.మీ. బరువు 41 కి. గ్రా. కళ్లజోడు లేకుండా మామూలు చూపు.

విద్యార్హతలు:— ఇంగ్లీషు, లెక్కలు, ఫిజిక్స్‌లో మెట్రిక్యులేషన్ లేదా దానికిసమానము లేదా దానికన్న ఎక్కువ.

సెలక్షన్:— ఇంగ్లీషు, లెక్కలు, ఫిజిక్సులో 1976 జనవరి 2, 3 తేదీలలో అన్ని జోనల్/ బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయాలు / ఇ. ఎమ్. ఇ. సెంటర్లు / ఎన్. సి. సి. డైరక్టరేట్లు / గ్రూప్ హెడ్ క్వార్టర్లలో ప్రవేశ పరీక్ష జరుగుతుంది.

లెక్కలు, ఫిజిక్సులో పరీక్ష హిందీలోగాని, ఇంగ్లీషులోగాని ఉంటుంది. ఫైనల్ సెలక్షన్, ఎన్‌రోల్‌మెంట్‌కు ఎన్నికైన అభ్యర్థులు అప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ, వైద్య పరీక్షకు భోపాల్ ఇ. ఎమ్. ఇ., కమాన్‌డెంట్, అప్రెంటీసెస్ ట్రైనింగ్ స్కూల్ ఎదుట హాజరుకావలసి వుంటుంది. ప్రవేశ పరీక్ష జరిగిన చోట నుంచి ట్రైనింగ్ స్కూల్‌కు, ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు కానివారికి తిరుగు ప్రయాణానికి ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. తల్లిదండ్రుల వద్దనుంచి లిఖితపూర్వక ఆమోదాన్ని పొంది అవివాహితులుగాఉన్న యువకులను మాత్రమే ప్రవేశపరీక్షకు అనుమతిస్తారు.

వేతనము, అలవెన్సులు: (ఎ) శిక్షణకాలంలో (i) 1, 2వ టరమ్స్—నెలకు రు. 190 (ii) 3, 4వ టరమ్స్— నెలకు రు. 195 (బి) ట్రేడ్/కేటగిరీలో 4వ క్లాస్, మూడవ స్టాండర్డ్ చేరుకున్నప్పుడు— ఆ తరగతి శిక్షణ పొందిన సైనికునికి ఇచ్చిన విధముగా.

ఇవిగాక సెలవు, వైద్యసదుపాయాలు, రేషన్‌లు, దుస్తులు, వసతి, నీరు, విద్యుచ్ఛక్తి, కన్‌జర్‌వెన్సీ, టి.ఎ., డి.ఎ. సైన్యములో రిక్రూట్లకు ఇచ్చినట్లుగా అనుమతిస్తారు.

ప్రవేశ పరీక్షకు సిలబస్, ఇతర వివరాలు అన్ని జోనల్/ బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయాలు/ ఇ. ఎమ్. ఇ. సెంటర్లు, ఎన్. సి. సి. డైరక్టరేట్లు / గ్రూప్ హెడ్‌క్వార్టర్లలో లభ్యమవుతాయి.

ఈ కార్యాలయాల్లో సంప్రదించి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను పంపవలసినదిగా అభ్యర్థులకు సలహా. ఆర్మీ హెడ్ క్వార్టర్లు, లేదా కమాన్‌డెంట్, అప్రెంటీసెస్ ట్రైనింగ్ స్కూల్, ఇ.ఎమ్.ఇ. భోపాల్‌లో ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబోరు.

davp 74/428



పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు సత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాలుబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదా అని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణింపపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు సత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికదాలబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని రుజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

పరిపంట సేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ.	ఎకరాకు రాబడి రూ.
50 కిలోల సత్రజని	20	1080	1500
50 కిలోల సత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	2175
50 కిలోల సత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1305	2400

పై వివరాలనుబట్టి చూస్తే సత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క సత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లైయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

విజయ్ 17-17-17 లో సత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి. పొటాష్ ఎక్కువగావున్న రూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.

విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.

విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి!

MADRAS FERTILIZERS
MFL-1074

విజయ్ ఎరువులను గూర్చి వివరంగా తెలుసుకోవాలంటే యీక్రింది చిరునామాకు వ్రాయండి. తగిన సలహాలను, కరపత్రాలను ఉచితంగా మీకు అందజేస్తారు.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. మార్గశిర శుద్ధ పంచమి 1975 డిశంబరు 7 ఆదివారం.
శుద్ధ పంచమి రా. 3—27, శ్రవణం (పూర్తి), వర్జ్యం ప. 9—31 ల 11—13కు.
1975 డిశంబరు 8 సోమవారం శుద్ధ షష్ఠి తె. 4—55, శ్రవణం ఉ. 6—41, వర్జ్యం ప. 11—01 ల 12—45కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రాక్షస సం. మార్గశిర శుద్ధ పంచమి
ఆదివారం

ఫాసిస్టు వ్యతిరేక సభలు

భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకి అపాయం రాకుండా ఉండటానికి ఎందరో ప్రయత్నిస్తున్నారు. సమాజ వ్యతిరేక శక్తులని అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం వారు ప్రత్యేకంగా కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. రాజకీయాలలో ఉత్సాహంతో పాలుగొనే వారు కొందరు ఫాసిజానికి వ్యతిరేకంగా తీవ్రమయిన ప్రచారంచేసి, ఫాసిస్టుల ద్వారా ప్రజాస్వామ్యానికి వచ్చే ముప్పుని వివరిస్తున్నారు. పాట్నాలో అంతర్జాతీయ స్థాయిన ఒక ఫాసిస్టు వ్యతిరేక సభ జరుగుతోంది. ఈ సభలో సోవియట్ యూనియన్, పోలాండు, క్యూబా ప్రతినిధులే కాక బ్రిటన్, స్వీడెన్, చిలీ మొదలయిన దేశాల ప్రతినిధులుకూడా పాలుగొంటున్నారు. సామ్రాజ్యవాదానికీ ఫాసిజానికీకల సంబంధాలు, ఫాసిస్టు తదితర శక్తుల సాంఘిక-ఆర్థిక ఆధారాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో వీటి ఉనికి, శాంతిని పెంపొందించే శక్తులలో ఐకమత్య భావం-ఇవి ఈ సమావేశంలో చర్చించబడుతున్నాయి. 1919లో బోల్షెవిక్కులకి వ్యతిరేకంగా ఇటలీ నియంత స్థాపించిన ఫాసిస్టు పార్టీ పేరు ఒక రకం సిద్ధాంతాలకి చిహ్నంగా నిలిచిపోయింది సామాన్య ప్రజల శ్రేయస్సుకి అనుకూలంగా లేని నియంతృత్వపు ధోరణిని ఫాసిజంగా వర్ణించటానికి వీలు ఉంది. హిట్లర్, ముసోలినీ, ఫ్రాంకోలు ఫాసిస్టు పాలకులు అంటే ఆక్షేపణ ఉండదు. పెరాన్, బాటిస్టాలవంటి వారి తెగని నిర్ణయించటం అంత తేలిక కాదు. కొందరు నియంతలు ప్రజాస్వామ్య వ్యవస్థకి మేలు చేకూర్చని పద్ధతులని అనుసరిస్తూనే అసత్య ప్రచారంద్వారా అర్హతలేని పేరును తెచ్చిపెట్టుకుంటూ ఉంటారనటానికి వారి చరిత్రలు నిదర్శనాలని కొందరు వాదిస్తారు: కొన్ని పాశ్చాత్య దేశాలలో ప్రజాస్వామ్య సంప్రదాయాలు చాలా గట్టిగా ఉన్నాయంటే కాదనటం కష్టం. కాని, ఇటువంటి దేశాలలో ప్రజాస్వామ్య పద్ధతులద్వారా అధికారంలోకి వచ్చినవారు ఇతర దేశాల పాలకులని సమర్థించటానికి వెనుకాడక పోవటం అందరూ గమనించే విషయమే. అదే విధంగా తమ స్వాతంత్ర్యం విషయంలో ఎటువంటి నిర్బంధాలనీ సహించని వారు ఎందరో ఇతరులకి అంత స్వేచ్ఛ అనవసరమని వాదించటం కూడా గమనించవచ్చు. అంతర్జాతీయ రాజకీయాల విషయంలో కొంత అయోమయం కనిపిస్తూ ఉంటుంది. కొన్ని శతాబ్దాలపాటు వస్తున్న రాజకీయ సంప్రదాయాలు అంత తేలికగా మారవు. ప్రపంచ శాంతి మండలి కార్యదర్శి శ్రీ రమేష్ చంద్ర దేశంలో బ్లాకు స్థాయి నుంచి ఫాసిస్టు వ్యతిరేక సభలు జరిగాయన్నారు. ఈ సభల వలన భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకి సంరక్షణ అధికం అయితే సంతోషించని వారు ఉండరు.

భారత్‌తో ఈజిప్ట్ సంబంధాల్లో మార్పులేనట్లు అహ్మద్ వెల్లడి

కైరో, డిశంబరు 6: ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్‌సాదత్ నిబంధ విధానంయొక్క ప్రాతిపదిక సిద్ధాంతాలను దృఢంగా అంటిపెట్టుకొని వున్నారనీ, దానిని సడలించే ఎలాంటి యత్నానికిగాని ఆయన విముఖంగా వున్నారనీ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ వెల్లడించారు.

అధ్యక్షుడు సాదత్‌తో విస్తృత ప్రాతిపదికపై సంభాషణలు జరిపిన అనంతరం తన శుక్రవారపు పర్యటనలో తమ వెంట వస్తున్న భారతీయ విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ అహ్మద్ యీ సంగతి తెలియజేశారు. తమకు యిక్కడ లభించిన సాదర, స్నేహ పూర్వకమైన స్వాగత సన్మానాలకు, భారతదేశంతో ఈజిప్టు కుగల సన్నిహిత సంబంధాలలో ఏవిధమైన మార్పు లేనందుకు రాష్ట్రపతి హర్షం ప్రకటించారు.

ప్రపంచ తెలుగు మహాసభ ఆయవ్యయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 5: ప్రపంచ తెలుగు మహాసభల ఖర్చుల పరిశీలనకు సన్మాన సంఘము వారు కార్యాధ్యక్షులుమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణరావు అధ్యక్షతను సమావేశమైనారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హాజరైనారు. సభలకురు 39,55,644.97అదాయం వచ్చినదని కొంత మిగులు ఉన్నదని నివేదింపబడినది. కోశాధికారి శ్రీ దేవులపల్లి రామానుజరావు నివేదికఖర్చారు. డిసెంబరు 26న మరల సమావేశమై, చర్చించిన తర్వాత నివేదికను ఆమోదిస్తారు.

ఖమ్మంజిల్లాలో ఉత్తమపంచాయతీ రెబ్బారం

రెబ్బారం రెండు వెల జనాభా కూడా లేని కుగ్రామం. ఆ గ్రామ పంచాయితీ ఖమ్మం జిల్లాలో ఉత్తమ పంచాయతీగా ప్రభుత్వంబహుమతి అందుకొన్నది.

ఒకనాడు ప్రాథమికపాఠశాలకూడా లేని వూళ్లో నేడు అయిదు గదుల భవనంకల పరిషత్ ఉన్నతపాఠశాల ఉంది.

గ్రామంలో సకలార్థసాధక సహకార సంఘం నెలకొల్పారు. ఎరువులు, విత్తనాలు మొదలయిన వాటి కొనుగోలు కోసం వారు రైతులకి అప్పులు ఇస్తారు.

హరిజనులు, యితర వృత్తుల వారు కలిసి 36 మంది సభ్యులతో సమిష్టి వ్యవసాయ క్షేత్రం స్థాపించారు. రెండు బావులు త్రవ్వారు. గత సంవత్సరం బాగా పంట పండించి, తాము తీసికొన్న బుణాలనాయిదా సకాలంలో చెల్లించి, ఆదర్శప్రాయంగా ఉన్నారు.

హరిజనుల కోసం హరిజన కాలనీ నిర్మించారు. హరిజనవాడలో రెండు, యితర వెనుకబడిన వారికోసం రెండు మంచి నీటి బావులు త్రవ్వించారు. రిక్షాల సహాయంతో మూడు బోరింగ్‌లు కూడా వేశారు. రోడ్డని పంచాయితీ సమితి సహాయంతో వేశారు. రెబ్బారం గొల్లపెడు రోడ్డు నిర్మాణంకోసం కేథలిక్ మిషన్ సహాయంతో గ్రామస్థులు 15 రోజులపాటు శ్రమదానం చేశారు.

కేథలిక్ మిషన్‌వారు గ్రామంలో అన్ని సౌకర్యాలతో 25 పడకల ఒక సుప్రతి నిర్మించారు. ఇదికాక, 12 పడకలతో ఒక ప్రసూతి ఆసుపత్రి కూడా నిర్మించబడింది. పశువుల చికిత్సకై సబ్‌సెంటర్ నెలకొల్పారు.

మహిళా మండలివారు మహిళలకుకుట్టు పని నేర్పే పనికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందుకు గ్రామస్థులు విరాళాలు, గ్రామ పంచాయితీ కుట్టు మిషన్ యిచ్చారు.

గ్రామంలో సూతనంగా విద్యుత్ సౌకర్యం వచ్చింది. గ్రామంలో 20, హరిజన వాడలో 5 వీధిదీపాలను పంచాయితీ వెయించింది.

'పంచాయితీఘర్'లో గ్రామ సమాచార కేంద్రం నెలకొల్పుతున్నారు.

ఈ గ్రామ సర్పంచ్ శ్రీ కొరిపి కరమచంద్రరావు స్వాతంత్ర్యయోధుడు. తామ్రపత్రంపొందినవారు. "పంచాయితీసభ్యులు, ప్రజలు అంతా కలసి మెలసి పని చేయటం, అధికారుల, పంచాయితీరాజ్య సంస్థల సహకారం— మా పంచాయితీ విజయానికి కారణం"— అని ఆయనలన్నారు. (ప.స.శా.)

భారతీయ కల్చరల్ అకాడమీ (సికిందరాబాదు) నవంబరు 30—న మొగలి పొదలు నాటకం ప్రదర్శించినప్పుడు తీసిన చిత్రం. ముఖ్యాతిథిగా వచ్చిన ఎల్. ఐ. సి. సీనియర్ డివిజనల్ మేనేజరు శ్రీ కె. వి. వై. శాస్త్రి, శ్రీ జె. బాపురెడ్డి, కార్యదర్శి శ్రీ బి. హెచ్. సుబ్బారావు, అధ్యక్షత వహించిన శ్రీ తజమల్ హుస్సేన్, శ్రీ జె. వి. రమణరావు, సావనీర్ విడుదల చేసిన సినీనటి శ్రీమతి జమున, నాయిక పాత్రధారి ఆలపాటి లక్ష్మి, కార్యక్రమాన్ని ఉపక్రమించిన శ్రీ నరోజనీ పుల్లారెడ్డి, నాయకపాత్రధారి శ్రీ శ్రీహరి మూర్తి, మొదటి వరసలో వున్నారు.

లేఖలు

దొడ్డిపట్ల బస్సులు

ఆర్యా, ఈ నెల 11 న తేదీన ఆంధ్రపత్రిక (విజయవాడ) "లేఖల" శీర్షికలో శ్రీ వరిగొండ రామకృష్ణ జర్నలిస్టుగారు వ్రాసిన "పాలకొల్లు పరిస్థితి"లో 3, 4, సూచనలు క్రింది బస్సుస్టాండ పరిస్థితి వర్ణించారు. పాలకొల్లులో బస్టాండు పరిశుభ్రతతోపాటు బస్సుల రాకపోకల వేళలు నిర్ణీత సమయమునకు లేవు. ముఖ్యముగా పాలకొల్లు నుండి దొడ్డిపట్లకు బస్సు ప్రయాణము చాలా ఆశ్చర్యముగా ఉన్నది. దొడ పట్లకు వచ్చు బస్సులు పాలకొల్లు ద్వారా రావలెను. భీమవరం, నర్సాపురం, తాడేపల్లిగూడెం నుంచి తిన్నగా దొడ్డిపట్లకు బస్సులు కలవు కాని ఇవి ఎప్పుడూ వాటి వేళలను పాటించవు. దీనివలన ప్రయాణికులు చాలా ఇబ్బంది పొలవుచున్నారు. మావంటి దూర ప్రయాణీకులు ఎలాగ పాలకొల్లు దాకా చేరినా అక్కడినుండి దొడ్డిపట్ల చేరలేక ఒక్కొక్కసారి వేరే నివాసము చూసుకొనవలసిన పరిస్థితి ఏర్పడుచున్నది. ఒకవేళ ఎంక్వైరీలో అడిగినచో వారు కచ్చితంగా అనగా అసలు బస్సు వచ్చునో రాదో అన్నట్లు జవాబు లిచ్చుచున్నారు. ఇక వర్షాలు పడుచున్న సమయములో బస్సులు నడవక ఈ ప్రయాణము చాలా కష్టముగా ఉన్నది.

శనివారం నాటి సంతలో ఈ బస్సులలో ఎక్కుటకు ప్రయాణికులు కష్టపడటం వలన ఆ రోజు ప్రత్యేకంగా అదనపు బస్సులను వెయ్యాలి.

పి. పద్మావతీదేవిసాయి, శ్రీ దేశిరాజు సత్యనారాయణమూర్తి, కుమారెడ్డి, రిటైర్డ్ స్టేట్ కాటన్ స్పెషలిస్టు, దొడ్డిపట్ల.

ప్రయాణీకుల కోరికలు

అయ్యా, కడప పట్టణమునుండి ప్రముఖ యాత్రా స్థలాలైన మహానంది శ్రీశైలము, మంత్రాలయమునకు పరిసరి బస్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారిని కోరుతున్నాను.

కడప పట్టణమునకు చుట్టుప్రకపోల ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలైన పుష్పగిరి, దేవునికడప, ఒంటిమిట్ట, సిద్ధవటం గండి, అహోబిలం క్షేత్రాలను కలుపుతూ యాత్రా బస్సు సర్వీసులు వారాంతపు సెలవు దినాలలో నడిచేటట్లు ఏర్పాటు చేయాలని రోడ్డు రవాణా సంస్థ వారిని కోరుచున్నాను.

టి. వి. బదరీనారాయణరావు. 5/244, భుజంగరావు వీధి, కడప, 516001

ఆదిలాబాదు అవసరం

ఆర్యా, ప్రభుత్వము ప్రతి తాలూకా కేంద్రముతో కూడ సూపర్ బజార్‌లను స్థాపించుటకు చర్యలు తీసుకొనుచున్నది. కాని జిల్లా కేంద్రమైన ఆదిలాబాదులో యింతవరకు సూపర్ బజార్ స్థాపించబడలేదు. ప్రస్తుతము ఆదిలాబాదులోగీ నున్న, ఆదిలాబాదు పిన మెయిదారుల కేంద్ర సహకార సంస్థ ద్వారా కొద్ది నిత్యావసర వస్తువులను మాత్రమే. ప్రజలకు సరఫరా చేయగిలుగుచున్నది. ఈ సంస్థ ప్రజల నిత్యావసరాలను తీర్చలేకపోవుచున్నది. నిత్యావసర వస్తువులను అధిక ధరలకు కొనలేక ప్రజలు చాలా బాధ పడుచున్నారు.

ఆర్. కొమరయ్య, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము, ఆదిలాబాదు.

స్టేజీలు

ఆర్యా, మా కాలేజి స్టేజియుకు ములుగు రోడ్డు స్టేజీలో వరంగల్ నుండి కాజీపేట వెళ్లు లోకల్ బస్సులు విద్యార్థులు స్టేజియందు ఉన్న సమయములలో నిలిపివేయుటలేదు. లేదా స్టేజీకి, ముందు వెనుక రెండు, మూడు గజాల దూరములకి ఆవుచు వెళ్లిపోవుచున్నారు. మేము ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినను ఫలితము శూన్యము. మా కాలేజి ప్రక్క స్టేజీలో ఎంత జనమున్నను ఆపకున్నారు.

పి. నరసింహమూర్తి, బి. కమ్, మొదటి ఏడు, లాల్‌బహదూర్ కాలేజి, వరంగల్.

చక్కని నాటకం 'మొగలి పొదలు'

ఈ రోజులలో ఒక నాటకం చూసిన తర్వాత 'చక్కగా వుంది' అని అనుకొనటం చాలా అరుదుగా జరుగుతుంది. సికిందరాబాదులోని భారతీయ కల్చరల్ అకాడమీ నవంబరు 30 న రవీంద్రభారతిలో ప్రదర్శించిన 'మొగలి పొదలు' నాటకం అట్లా అనుకొనేటట్లుగా వుంది.

ఆంగీరస రచించిన ఈ నాటకం పెద్ద సామాజిక సమస్య నేమీ చిత్రించబోలేదు. అపోహలు, అనుమానాలతో హితులం అనుకొనేవారు ఒక చల్లని సంసారంలో ఎట్లా చిచ్చుపెట్టగలరో ఎటువుగా, లఘుకంగా చిత్రించింది. ఇందుకు ముఖ్యంగా వాస్తవికత పుట్టి పడే చురుకైన సంభాషణలు, పాత్రలను ప్రవేశపెట్టిన తీరు, మితమైన మధురమైన సంగీతం, తదితర రంగస్థల ప్రక్రియలు దోహదమైనాయి. నాయికగా శ్రీమతి ఆలపాటి లక్ష్మి, నాయకుడుగా శ్రీ కె. శ్రీహరిమూర్తి, ఇతర పాత్రలలో శ్రీయుతులు సాయిరామ్ బిహెచ్. వెంకటరావు, కె. రఘునాథరెడ్డి, బిహెచ్. సుబ్బారావు, వై. జి. కృష్ణ కొత్త, సాత తేడా లేకుండా అరితేరిన వారిలో నటించారు.

—సత్యం.

గమనిక

6వ తేదీ పత్రికలో 'రైతులపర్థ శిస్తు వసూలుపై ప్రకటన' అన్నవార్తలో శిస్తుకు బదులు లెవీ చదువుకొనగలరు. —సం.

మాడూరి సమస్య

శేరుపల్లి కొరత

(రు. 10 బహుమతి పొందిన లేఖ)

జనాభా 450. గ్రామ పంచాయతీలేదు. శిరిగిరి శంకర్‌రాజు, శేరుపల్లి, భూత్‌పూర్ పోస్టు, మహబూబ్‌నగర్‌తాలూకా (మ.న.)

కడెం సమస్య

ఇక్కడి చుట్టుపక్కల పల్లెలలో కలిసి నాలుగు వేల పయిగా జనం ఉన్నారు కాని వారికి వైద్య సౌకర్యం లేదు.

ఇ. భాస్కర్‌రావు, కడెం ప్రాజెక్టు, భానాపూర్ తాలూకా (ఆదిలాబాదు)

కరెంటు ఉంది కాని....

కరెంటు ఉంది కాని ఇళ్లకు లేదు.

ఎల్. విజేందర్‌రెడ్డి, పేరుకలగూడెం, (తాలూకా, జిల్లా వరంగల్)

గ్రంథ స్వీకారం

ఈ క్రింది పుస్తకాలు మా కార్యాలయానికి అందాయి:—

ఆక్సఫర్డ్ చిత్రనిఘంటువు (ఇంగ్లీషు—తెలుగు) సంకలనకర్తలు:— శ్రీయుతులు ఇ. జి. పార్నెల్, డి. హెచ్. హావె, దేవుల పల్లి రామానుజరావు. వెల: రు. 7.50, ప్రచురణకర్త: ఆక్సఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, అన్నాశాలై, మద్రాసు— 600006.

ఇంటెర్‌మీడియట్ 20 — పాయింట్ ఫార్ములా (ఆంగ్లం). 'మిర్రర్ ఆఫ్ ఇండియా', 10—1—976, ఏ. పి. గార్డ్స్, హైదరాబాదు— 500004, వారి ప్రచురణ. వెల: రు. 4.

బాలల బొమ్మల శ్రీ కృష్ణలీలలు. (గ్రంథకర్త. శ్రీ యూనిజా: పద్మనాభస్వామి. వెల: రు. 5, ప్రచురణకర్త: బాల సరస్వతి బుక్ డిపో, 6, సుంకులమామ చెట్టివీధి, మద్రాసు—1.

వీరదండులు: ఇది శ్రీ వల్లభనేని రామబ్రహ్మం, శ్రీమతి వల్లభనేని సీతా మహాలక్ష్మమ్మ సంగ్రహ చరిత్ర. దీని సంకలన కర్తలు శ్రీ వల్లభనేని కాశీ విశ్వనాథం, శ్రీ కాశాని నరసింహారావు. వెల: రు. 6, ప్రచురణకర్త: గుళ్ళపల్లి బాబూరావు, నాగేంద్ర ప్రెస్, పెద్దకోడి, గుడివాడ.

కటోపనిషదము 'విజ్ఞాన కళ' ఆంధ్రానువాద సహితము. (గ్రంథకర్త: శ్రీ నిర్మల శంకర శాస్త్రి ఆరాధ్యులు, వెల: రు. 5, ప్రచురణకర్త: శ్రీ నిర్మల శంకర శాస్త్రి ఆరాధ్యులు, 'సర్వ పంగళాసదనము', బూనరెడ్డి గూడ బస్సుస్టేజి. 184/వి, వెస్ట్ మారేడుపల్లి (త్రిపురానగర్) రోడ్డు నెం.6, సికింద్రాబాదు—500026.

శ్రీ సంగమేశ్వర శతకము: (గ్రంథకర్త: శ్రీ ఏ. వి. నాయుడు కవి, వెల: 0.80. ప్రచురణకర్త: టి. ఇంగిలెడ్డి, టీచర్, శ్రీ సాయి సమాజము, వీరపునాయునిపల్లి (పోస్టు), కడపజిల్లా.

కార్తీకదామోదరపూజ. రచయిత: శ్రీ గోపిశెట్ల గోపాల కృష్ణయ్య శాస్త్రి, ప్రచురణకర్త: హైదరాబాదు (గ్రంథకర్త, గోపిశెట్ల రామలక్ష్మి, ఆచంట, నర్సాపురం తాలూకా. వెల: 3. గో. జిల్లా.

భక్తివరాలు: వెల: 75 పై. ప్రచురణకర్తలు శ్రీ చిట్టా రామకృష్ణారావు (వాశారు. ప్రచురణకర్త: చిట్టా రామకృష్ణారావు, సర్కిల్ పేట, మచిలీపట్టం.

దేహము— దేవుడు (బ్రహ్మ విద్య). (గ్రంథకర్త: డాక్టర్ గోటేటి సూర్యనారాయణ మూర్తి. ప్రచురణకర్త: డాక్టర్ గోటేటి సూర్యనారాయణమూర్తి, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా, లేదా డాక్టర్ గోటేటి విశ్వేశ్వరరావు, శ్రీ బాలాజీ హోమియోపతిక్ క్లినిక్, భీమవరం—2.

శ్రీ తిరుపతిగిరి గంగాధర్, పంచాయతీ అధ్యక్షులు, మిర్యాలగూడ, జిల్లా నల్గొండ. రచయిత: శ్రీ కోదాపాలం లక్ష్మణరావు. వెల: రు. 0.50, ప్రచురణకర్త: నాగిని పబ్లికేషన్స్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా.

కనకదుర్గాంబ సంకీర్తనలు. రచన: శ్రీ బూర్గుల మురళీ కృష్ణ. వెల: రు. 1.50, ప్రచురణకర్త: శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం విజయవాడ—1.

ఇందిరాగీత. రచన: విశింద్ర, ప్రచురణకర్త. ఎం. ఎల్. కె. ఆచార్యులు, పదాశపేట, మెదక్ జిల్లా.

వో గులాబీ కథ. రచన: మూర్తి, వెల: రు. 1. ప్రచురణకర్త: పై. అప్పారావు, లక్ష్మీ నారాయణగూడా, హైదరాబాదు.

జీవ పేట, అనకాపల్లి, విశాఖజిల్లా.

క్రీస్తుపుట్టుక. రచన: విద్వాన్ శిష్టి ప్రచురణ, విజయవాడ. వెల: రు. 2.50.

బండ్లగూడ హాట. గ్రంథకర్త: శ్రీ బండ్లగూడ సత్యనారాయణ. వెల: రు. 2, ప్రచురణకర్త: ఇందుమతి ప్రచురణలు, నరసింహరావు పేట, ఏలూరు, 534002, ప. గో. జిల్లా.

జీవబంధు. శ్రీ పీల రామకృష్ణ సంపాదకర్తలో గుంటూరుమండి వెలువడిన భగవాన్ మహనీయ్ ప్రత్యేక సంచిక.

నేత. హైకో సంస్థాపకాధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మపూర్తి మహోత్సవ సందర్భంలో వెలువడిన ప్రత్యేక సంచిక. ఇందులో శ్రీ బాపూజీ జీవిత విశేషాలు, షష్టిపూర్తి, ఉత్సవం తాలూకు చిత్రాలు, ప్రముఖుల సందేశాలు, శుభాకాంక్షలు, వ్యాసాలు ముద్రణబడి ఉన్నాయి.

సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు, ప్రచురించిన పుస్తకాలు, కరపత్రాలు.

విజయేంద్ర (చిత్రాలలో శ్రీమతి ఇందిరా గాంధి) హిందీమూలం:— విద్యాగుప్త, అనువాదం: శ్రీ వాడ్రేవు పతంజలి.

నవచైతన్యం— ప్రధాన 20 సూత్రాల పథకం అమలుకు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న కృషిని వివరించే పుస్తకం.

అత్యవసర పరిస్థితిలో— వెల రోజుల తరబడి— ఇది అత్యవసర పరిస్థితి విధింపబడిన దర్యాప గడిచిన వెల రోజులలో సాధించిన చరితాం సమీక్ష.

అత్యవసర పరిస్థితి ఎందుకంటే . . . .

అత్యవసర పరిస్థితి ఎందుకంటే—ప్రశ్నలు — సమాధానాలు.

హింసాత్మక చర్యలు మొదలుకే మోసం, 1935 జూన్ 27 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన రేడియో ప్రసంగం.

ఇందిరా రెస్యూర్జెన్స్ ఇండియా (ఆంగ్లం).

పార్వతి ప్రతీకారం (నవల. రచన: మురయా. ప్రచురణకర్త: దేశి ప్రచురణలు, నారాయణగూడా, హైదరాబాదు.

చిత్రవిచిత్రం

ఇవి దాసరి రోజులు

ప్రజల్లో గడుసరికి చిత్రి చిత్రానికీ పలుకుబడీ పెరుగుతున్న నిజాన్ని ఎవరూ కాదనలేరు.

చిత్రి చిత్ర ప్రదర్శనమవుతున్న దాసరి "స్వర్గం— నరకం" చిత్రంలో ఎవ్వరికీ అందని శిఖరాగ్రాన్ని చేరుతున్నారన్నది పరిశ్రమ ఎరిగిన సత్యం.

హీరో లేకపోయినా స్టారీ వేల్యూ లేకపోయినా కథ బలంతో దర్శకత్వ నైపుణ్యంతో చిత్రాలను రూపొందించగలిగితే, ఆ చిత్రాలకుకూడా ప్రజాదరణ లభించే గలదు అని మనసున్న మన ప్రేక్షకులు నిరూపించారు.

ప్రజలను ఆకర్షించిన దాసరిని గత వారం అభినందించడానికి వెళ్లినప్పుడు ఆయన ఇంట వందలాది ఆంధ్ర సోదరులు పూలవర్షాన్ని కురిపించిన దృశ్యాన్ని చూచి ఉప్పొంగిపోయిన వ్యక్తుల్లో నేనూ ఒకడ్డి.

ప్రస్తుతం దాసరి అంగీకరించిన చిత్రాలు ఆరు. అంగీకరించడానికి "వూ" అంటే మరో డజనుమంది గడుసరిని కావాలంటారు.

విజయా చిత్రాలు!

విజయా ప్రొడక్షన్స్ తలపెట్టిన తెలుగు చిత్రానికి హిందీ చిత్రానికీ దాసరి దర్శకత్వం చెయ్యబోతున్న నిజాన్ని ఆయనే వెల్లడించారు.

"తాత—మనవడు" చిత్ర నిర్మాత రాఘవగారికి బస్సుకున్నారు. శ్రీ లలితా మూవీస్‌కు బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్‌కు చెయ్యడానికి అంగీకరించారు.

ప్రేక్షకులకు కృతజ్ఞతలు

తనపట్ల ప్రేమాభిమానాలను కురిపిస్తూ ఉత్సాహాన్ని ధైర్యాన్ని కలిగిస్తున్న ప్రేక్షకులకానికి పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నారు' దాసరి.

డిశంబరు 9 నాటికి జన చిరంజీవి హరిహరబాబుకు పన్నెండు సూపాలు పూర్తవుతాయని ఆ పనిబాలుడికి అందరి ఆశీస్సులు అవసరమని అర్థిస్తున్నారు గడుసరి.

—(శీనివాస్)

వార్తలూ కాలు

7-12-75 ఆదివారం మొ॥ 13-12-75 శనివారంవరకు

* మేషం (అశ్వ, భర, కృ 1 పా.)
స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో మీ తాలూకు వస్తువులు పోవచ్చు. వృత్తిలో ప్రయాసకు గురికాగలరు.

* వృషభం (కృ 2, 3, 4 పా. రోహ, మృగ 1, 2, పా.)
వృత్తిలో సూతనావకాశాలు లభిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు వెరవేరతాయి. సూతన వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

* మిథునం (మృగ 3, 4 పా. ఆర్ద్ర పున 1, 2, 3 పా.)
కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన వ్యయం చేస్తారు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సినీమా కాంట్రాక్టర్లకు విఘ్నం కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి.

* కర్కాటకం (పున 4 పా, పుష్య, ఆశ్లే)
ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో ఎక్కువ రాగలరు. వారం ఆఖరులో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

* సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)
రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో ఆందళనలకు గురి కాగలరు. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం లాభిస్తుంది.

*కన్య: (ఉత్తర 2,3,4 పా, హస్త, చి. 1,2 పా.)
వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాటివారితో మాటపట్టింపులు తగవు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

* తుల: (చి 3,4 పా, స్వాతి, విశా 1,2,3, పా.)
మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమయిన సందేహాలు కల్గుతాయి. దైవకార్యాలు వెరవేరతాయి.

* వృశ్చికం : (విశా 4పా, అనూ, జ్యే)
సంతోషకరమయిన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుపాటాలు లగవు. దైవకార్యాలు వెరవేరతాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో సూతనావకాశాలు లభిస్తాయి.

* ధనుస్సు: (మూల, పూ. పా, ఉ. పా, 1 పా
రావలసిన డబ్బు అందుతుంది. మీ కార్యక్రమాలు సరుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం: (ఉ.పా, 2,3,4 పా, శ్రవ, ధని 1,2 పా.)
ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

* కుంభం (ధని 3, 4, పా. శత, పూ. భా 1, 2, 3 పా.
మీ తాలూకు వస్తువులు పోవచ్చును. అధిక వ్యయం జరుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకుంటారు. శుభకార్యాల విషయంలో అభివృద్ధి సాధిస్తారు.

* మీనం : (పూ. భా. 4పా, ఉ.భా. రేవతి)
ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో ఆరోగ్యం బాగుండదు. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

భవిష్యం

7-12-75 ఆదివారం

శక సం 1897 మార్గశిర మాసం 16

మేషం : ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృషభం : నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

మిథునం : కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. అనవసరమైన వ్యయం చేస్తారు.

కర్కాటకం : రావలసిన డబ్బు అందుతుంది. ముందుగు ఉపయోగించగల సంభాషణలను జరుపగలరు.

సింహం: మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది.

కన్య : సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

తుల : మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ప్రయాణాలుఫలించాయి పడతాయి.

వృశ్చికం : రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

ధనుస్సు : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మకరం : మీ కార్యక్రమాలు విరాటంగా నెరవేరతాయి

రిటైరైన 42 మంది ప్రముఖ అధ్యాపకులకు అవార్డులు

న్యూఢిల్లీ, డిసెంబరు 6: 1976లో విద్యాబోధన, పరిశోధన కార్యక్రమాలకు, రిటైరైన ప్రముఖ అధ్యాపకుల సేవలను వినియోగించుకోవటానికి సంబంధించిన పథకంక్రింద విశ్వ విద్యాలయ గ్రాంట్స్ సంఘం 42 మందిని ఎన్నిక చేసింది.

ఈ అవార్డులక్రింద నవంబర్ 1 వ తేదీ నుండి మూడు నెలలకు రు. 9000 చొప్పున ఒక్కొక్క అధ్యాపకునికి చెల్లిస్తారు. ఇదికాక ఆమోదించబడిన కార్యక్రమాలలో ఖర్చు నిమిత్తం పాలకు రు. 2000 యిస్తారు. అవార్డు మూడేళ్లపాటు అమలులోవుంటుంది. ఈలోపున గ్రహీతకు 68 ఏళ్ళు వస్తే అవార్డు నిలిపి వెయబడుతుంది.

ఈ పథకంక్రింద ఎన్నిక చేయబడిన వారిలో శ్రీ తిరుపతి వేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి చెందిన డా. వరదాచారి (సంస్కృతం) మదిరపట్నం ఎ. జె. కళాశాలకు చెందిన శ్రీ బి. కుటుంబరావు (తెలుగు) విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజికి చెందిన డా. పి. బ్రహ్మయ్యశాస్త్రి ఉన్నారు.

కామారెడ్డి కళాసమితి కార్యక్రమం

కామారెడ్డి, డిశంబరు 5 : అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక ఆదర్శ కళాసమితి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఆకాశవాణి ఉద్యోగి శ్రీ జడిసుంట రామచంద్రమూర్తి, కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీ వి. సత్యనారాయణ (రేడియో ఏకాంబరం) వచ్చారు.

శ్రీ అయాచితం శ్రీధరరావు స్వాగతం పలుకగా శ్రీ యం. బాలరాజు ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

కార్యక్రమాలరంభంలో శ్రీమతి,రాణీవగారు రచించిన కథల సంపుటి 'కొత్త నిజం'ను శ్రీమతి రతన్ ప్రసాద్ (రేడియో చిన్నక్క) ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సమాజంలో స్త్రీస్థానం అను అంశంపై శ్రీయుతులు ఏకాంబరం, బాలయ్య, సయ్యద్, బందే అలి, శ్రీమతి రాజీవ్ ప్రసంగించారు. తర్వాత జరిగిన కవి సమ్మేళనంలో సమితి సభ్యులకవితా గానం చేశారు.

కార్యక్రమం చివరలో ఆకాశవాణి భాస్య త్రయం చిన్నక్క— ఏకాంబరం—బాలయ్య రేడియో సంభాషణ కార్యక్రమం నడిపించారు. శ్రీ ఎ. భుజంగం వందన సమర్పణ చేశారు.

ఖమ్మంలో 87 పరిశ్రమలకు రు. 10 లక్షలు

ఖమ్మం, డిశంబరు 6 : ఖమ్మం జిల్లాలో త్వరలో ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి ఆర్థిక సహాయంతో పది లక్షల వ్యయంతో 82 చిన్న పరిశ్రమలు నెలకొల్పబడగలవని, ఈ పరిశ్రమల కయ్యే మొత్తం ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ యివ్వగలదని" జిల్లా కలెక్టరు శ్రీ పి. వి ఆర్.కె. ప్రసాద్ ఖమ్మం తాలూకా నుర్లేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఒక మూడె మిల్లుకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. (స్వ.వి.)

ఎస్.ఎస్.సి.పరీక్షలు

హైదరాబాదు, డిశంబరు 6: ఇంతకు ముందెప్పుడూ ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షకు కూర్చుని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాలికలను, బాలురను 1976 మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షకు ప్రయివేటు అభ్యర్థులుగా కూర్చోనిస్తారని ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. 1975 సెప్టెంబరులోకాని, అంతకు ముందుకాని ఎస్. ఎస్. సి. పరీక్షలో తప్పిన విద్యార్థుల సౌకర్యార్థం 1976 మార్చిలో ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్ష జరుపబడుతుంది. (పి. ఎస్. ఎస్.)

గుప్తధనం వేట: కలకత్తాలో రూ. 24 లక్షల పట్టివేత

కలకత్తా, డిశంబరు 6 : కలకత్తా నగరంలో పోయిన నెలలో రాబడి పన్నువారు జరిపిన దాడులలో 24 లక్షల 70 వేల రూపాయల మేరకు గుప్తధనం పట్టుబడింది. డబ్బు, నగలు, వెండినాణాలు, ప్రభుత్వం కంటపడనీయకుండా దాచిన ఆస్తుల వివరాలు, ఫిక్సెడ్ డిపాజిట్ల రసీదులు, ప్రామిసరీనోట్లు ఇలా ఎన్నో దొరికాయి. నలభైమూడు భవనాలను సోదాచేయగా ఈ మొత్తం దొరికింది. ఈ 5,02100 కు లెక్కం, 8,90,088 నగలు, 15,000 కు వెండి నాణాలు, రు 6 లక్షలకు ప్రకటించబడని ఆస్తులు, రు 3 లక్షల 85 వేలకు లెక్కలో చూపని ప్రామిసరీనోట్లు, రు 78 వేలకు గుప్తంగా దాచబడిన ఫిక్సెడ్ డిపాజిట్ రసీదులు ఈ దాడులలో బయటపడ్డాయని రాబడిపన్ను కమిషనర్ శ్రీ కె. శ్రీనివాసన్ చెప్పారు.

అల్పసంఖ్యాకుల విద్యాసంస్థలు ఆ వర్గం విద్యార్థులకుమాత్రమే కాదు: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ, డిశంబరు 6: రాజ్యాంగంలోని 30 (1) వ అధికరణంక్రింద అల్ప సంఖ్యాక వర్గాలకు స్వంతంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకోవడానికి, వాటిని స్వంతంగా నడుపుకోడానికి హక్కు ఉన్నప్పటికీ ఆ హక్కు అట్టి విద్యా సంస్థలలో తమ కులం, తమ మతం, తమ వర్గానికి చెందిన విద్యార్థులనుమాత్రమే చేర్చుకోవాలన్న వాదానికి వర్తించదని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది.

విద్యా సంస్థలను స్వంతంగా నిర్వహించుకోవడానికి అల్పసంఖ్యాక వర్గాలకుకల హక్కులు స్వంత యూజమాన్య వర్గాలను, ఉద్యోగులను ఎంపికచేసే స్వంత సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు, దోషభరిత ఉద్యోగులపై చర్య తీసుకోవడానికి స్వంత క్రమశిక్షణా విభాగాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు ఉన్నాయని హైకోర్టు వివిధ అల్ప సంఖ్యాక వర్గాల వారు నడుపుతున్న విద్యా సంస్థలు, పాస్టెలను పెట్టుకున్న రిట్ దరఖాస్తులలో ఒక జట్టు దరఖాస్తులను పరిశీలిస్తూ తెల్పింది. ఈ దరఖాస్తులలో ఢిల్లీ పాఠశాల విద్యాచట్టం 1973 లోన్ని కొని అంశాలు, నిబంధనలు, ఆదేశాలు రాజ్యాంగంలోని 14, 19 అధికరణాలక్రింద తమకు ఇవ్వబడిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లు వారు ఆరోపించారు.

హైకోర్టు ముందు మూడు జట్ల దరఖాస్తు లున్నాయి. అందులో ఒక జట్టు క్రైస్తవ, సిక్కులు, క్రైస్తవులు పెట్టుకున్న దరఖాస్తులు మరొకటి ఆర్య సమాజం వారు, మూడో జట్టు, అల్ప సంఖ్యాక వర్గాలవారు పెట్టుకున్నవి. ఈ దరఖాస్తులను న్యాయమూర్తులు శ్రీ వి. ఎస్. దేశపాండే, శ్రీ పి. ఎస్. సహీర్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం సిక్కులు, క్రైస్తవులు పెట్టుకున్న దరఖాస్తులను పాక్షికంగా అనుమతిస్తూ ఇట్టి విద్యా సంస్థలు యూజమాన్యవర్గంలో అల్ప సంఖ్యాక వర్గం వారు ఎంతమంది అవసరం అనుకుంటే అంత మందిని వేసుకోవచ్చునని తెల్పింది.

పిడ్డిపేట తాలూకా బలహీనవర్గాల వారికి ఆర్థికమంత్రి (పిదతల రంగారెడ్డి ఇటీవల పట్టాలు పంచిపెట్టారు.

ఎరువుల ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, డిశంబర్ 6: కడచిన 8 నెలల్లో దేశపు ఎరువుల పంట్లు అదేసంలోని ఫాక్టరీలు 2,15,000 టన్నుల ఎరువులను ఉత్పత్తి చేశాయి. ఇది నిరుటికంటే 17.8 శాతం ఎక్కువ.

గోవిందరాజస్వామి గుళ్ళో బంగారు పూత

తిరుపతి, డిశంబరు 6: తిరుమల—తిరుపతి దేవస్థానం బోర్డు శ్రీ గోవిందరాజస్వామి దేవాలయంలో కుల శేఖర పడికి బంగారుపూత పూయడానికి రు. 1.3 లక్షలు, పద్మావతీ దేవాలయ కలశానికి బంగారుపూత పూయడానికి నలభై వేల రూపాయలు మంజూరు చేసినట్లు, కార్య నిర్వాహకాధికారి శ్రీ రాజగోపాలరాజు తెలియజేశారు. (స్వ.వి.)

తాండూరు తాలూకా బలహీన వర్గాల సంక్షేమ సాంస్కృతిక సంఘం

తాండూరు, డిశంబరు 4: స్థానిక బలహీన వర్గాల సంక్షేమ, సాంస్కృతిక సంఘానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: అధ్యక్షుడు శ్రీ దా. బి. ముకుందం, ఉపాధ్యక్షుడు శ్రీ పి. శాంతకుమార్, శ్రీ ఎస్.ఎ. సత్తార్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మహాదేవ్, సహాయకార్యదర్శులు శ్రీ బి. నర్సిరెడ్డి, శాఖ్‌సుందర్, పోషకులు శ్రీ ప్రభాకరరెడ్డి, సలహాదారు శ్రీ శివకరన్ ఖర్గా, శ్రీయుతులు తుకారాం, బాలసెట్టి, ప్రేమ్‌సింగ్, ఎ. పరమయ్య, మచ్చేంద్రనాథ్, ఎ. పరమేశం, సి. హనుమప్ప, షేక్ అహమద్ కార్యనిర్వాహక వర్గం సభ్యులుగా వున్నారు.

హైదరాబాదు, డిశంబరు 6: గవర్నరు శ్రీ ఎన్. సంజీవరెడ్డి రేపు ఇక్కడనుండి బయల్దేరి మహబూబ్‌నగర్ వెళ్తారు. ఆయన తిరిగి రేపే హైదరాబాదుకు తిరిగి వస్తారు. (ఎ. ఎన్. ఎస్.)

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :

బుల్లెమ్మ శపథం	బసంత్, రీగల్ అలంకార్
ఈకాలం దంపతులు	టీవర్, చిత్రాణి
కర్ణ	కమల్
దేవుడులాంటి మనిషి	శాంతి, అంజలి
స్వర్గం నరకం	సంగం, రాజేశ్వర్
గుణవంతుడు	సుదర్శన్ 35 ఎం.ఎం
తీర్పు	సాగర్
ముత్యాల ముగ్గు	సుదర్శన్ 70 ఎం.ఎం. పెలెక్సు
అందాలరాముడు	ప్రభాత్
విచిత్రబంధం	మీనా
తాసిల్దారుగారి అమ్మాయి	పారడైజు
పూజ	జగత్
ఏకటి నెలుగులు	టివోలి
ఇంటిగుట్టు	శారద
పిచ్చోడిపెళ్ళి	విజయలక్ష్మి
దేవుడే దిగివస్తే	అప్సరా
బలిపీఠం	అమర్

హిందీ:

కహతే హై ముజకో రాజా	అశోక్, స్కైలైన్, ఆశా, సంగీత్, శోభన
ఆఖరీదాన్	జహ్‌రంగ్, శామ్, అల్కా
మదోపావన్ తీర్థయాత్ర	క్రిష్ణ, ప్రకాశ్, మినర్వా
సన్యాసి	రాయల్
బసంత్ బహార్	లత
దస్ 302	రాహుల్‌మహల్
రాజా అవుర్ షాహ్	సుధ
కాలా సోనా	దిల్‌షాద్
లఫంగే	విక్రాంతి
అంకుర్	సత్య
చౌకీదార్	జమ్మూద్, అజంతా
గీత్ గాతా చల్	రామకృష్ణ 35ఎం.ఎం శీష్‌మహల్
అభిమాన్	కల్పనా
దయార్—ఎ—మదీనా	
మోలే	రామకృష్ణ 70 ఎం.ఎం., మహేశ్వర్
జూవెల్ థీఫ్	నోబుల్
ఒంగ్లిమ	
రైడర్ ఆన్ ది రైన్	శ్రీనివాస
లవర్స్ ఆఫ్ బాబిలోన్	లిబర్టీ
హాట్ డైమన్డ్	లైట్‌హవుస్
ది స్మాషింగ్ థర్డ్ బి	
యూజఫ్ టు హో	డ్రీంలాండ్
సో డార్లింగ్ సో డెడ్లీ	ప్లాజా
ది గ్రేట్ వాల్ట్‌జ	నటరాజ
షలాకా	వెంకటేశ

ఉదయంసినిమాలు

తెలుగు :

బడిపంతులు	
పాక్షి	సాగర్
ప్రాణమిత్రులు	సంగం
శ్రీకృష్ణావతారం	ప్రభాత్
నీడలేని ఆడది	బీహాత్‌మహల్
వచ్చిన కోడలు వచ్చింది	మీనా
రక్తకన్నీరు	అమర్
గూడుపుఠాని	అప్సరా
తిక్కశంకరయ్య	జగత్
సంబరాలరాంబాబు	బాలాజి
భాగ్యదేవి	సుదర్శన్ 70 ఎం.ఎం.
కులగోత్రాలు	సుదర్శన్ 35 ఎం.ఎం
హంతకులు దేవాంతకులు	అంజలి
నాదీ ఆడజన్మే	రాజేశ్వర్
భువనసుందరి కథ	శాంతి
మురళీకృష్ణ	విజయలక్ష్మి
భలేపాప	దీపక్
అమ్మమాట	మినర్వా
	సుధా

హిందీ:

యకీన్	పాలెస్
మదోపావన్ తీర్థయాత్ర	దిల్‌షాద్
సబ్‌సే బడా సుఖ్	పారడైజు
ఇంటిహాస్	జమ్మూద్

ఇంగ్లీషు:

ఎనైన్ పెక్సీ గర్ల్	కల్పనా

తమిళం:

అవన్‌దాన్ మనిదన్	అత 11.45
మేల్‌నాట్టు మరుమగళ్	అజంతా 10.30
అపూర్వరాగంగల్	ప్రశాంత్ 10.00
అన్‌బే అరుయిరే	నటరాజ, లిబర్టీ 10.30 11.30

మరాఠీ:

పింజ్ర	విక్రాంత 11.30

మలయాళం:

రాగం	సంగీత్, వెంకటేశ 10.30 11.30
బ్రహ్మచారి	టివోలి 10.30
చుక్కు	షామ్, డ్రీంలాండ్ 10.00 10.45

నిజామాబాదులో

అశోక్	అమ్మ మనసు
ప్రభాత్	దేవుడే దిగివస్తే
మోహన్	హోలీ (హిందీ)
పిక్చర్	శుకాలపు దంపతులు
రమేష్	దేవుడులాంటి మనిషి
విజయ	ఖుష్‌బూ (హిందీ)

కోటిన్నర ఖర్చుతో తిరుమల-చంద్రగిరి రజ్జుమార్గం: దేవస్థానంబోర్డు నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

తిరుమల, డిశంబరు 6 : తిరుమల—తిరుపతి దేవస్థానం తిరుపతికి ఏడు మైళ్ళ దూరంలో ఉన్న చంద్రగిరి నుండి సుమారు 1.5 కోట్ల ఖర్చుతో త్రాటి మార్గాన్ని నిర్మిస్తుందని దేవస్థానం బోర్డు సమావేశానంతరం శ్రీ పి. ఎన్. రాజగోపాలరాజు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెల్పారు. తిరుపతికి పట్టణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, అందుకు టి. టి. డి. కోటి రూపాయిల మేరకు డిబెంచర్లను కొనాలని తీర్మానించిందని ఆయన చెప్పారు.

ఆలిపిరి (కొండ దిగువ) సమాపంలోని రాజగోపురం 1930లో పిడుగు పడి పాడైంది. దానిని మరమ్మత్తు చేయనున్నట్లు, అందుకు రు. 10 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేయబడినట్లు శ్రీ రాజగోపాలరాజు తెల్పారు. తిరుమలలో సెంట్రల్ రిసెప్షన్ ఆఫీసు దగ్గర రు. 3 లక్షల ఖర్చుతో సారంగాన్ని నిర్మించడానికి కూడా బోర్డు తీర్మానించింది. ఈ సారంగాన్ని నిర్మిస్తే బాటసారులు సురక్షితంగా నడవడానికి, వారికి ఎటువంటి ఆటంకం కలిగించకుండా వాహనాలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించడానికి వీలు కలుగుతుంది. 'తిరుపతియాత్ర' అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని టి. టి. డి. రంగుల్లో నిర్మిస్తుందని, దీనికి దాదాపు మూడు లక్షల రూపాయిలు ఖర్చవుతుందని, ఇందులో దేవస్థానం యాజమాన్యంక్రింద నిర్వహింపబడుతున్న వివిధ దేవాలయాలలో జరిగే వివిధ బ్రహ్మోత్సవాలు, పూజలను చూపిస్తారని ఆయన చెప్పారు. ఈ చిత్రాన్ని చూసే వారికి దేవస్థానం నిధులు ఎలా సద్వినియోగం చేయబడుతున్నదీ, దేవాలయాలలో జరిగే పూజా విధానాలూ తెలుస్తాయి. ఈ చిత్ర నిర్మాణ బాధ్యత బెంగుళూరుకు చెందిన శ్రీ కృష్ణస్వామికి అప్పగించ బడింది. చిత్ర నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తి చేయాలని ఆయనను కోరడమైంది.

కొండపై కాలిబాటలో 7వ మైలు రాయి దగ్గర ఒక ఆశ్రమాన్ని నెలకొల్పడానికి కూడా టి. టి. డి. నిర్ణయించింది. కాలిబాట మీదుగా కొండమీదికి వెళ్లే భక్తులకు ఈ ఆశ్రమం స్వచ్ఛందంగా సేవలు చేస్తుంది. తిరుమల స్వామి చేసిన సూచనపై ఆశ్రమం ఏర్పాటు చేయబడుతున్నది.

ఖమ్మంలో ఏడు కోట్ల రూపాయిల ఖర్చుతో ఒక కల్యాణ మంటపాన్ని నిర్మించాలని కూడా నిశ్చయింపబడింది. భూములు, భవనాలు మున్నగు లాభదాయకంగా లేని ఆస్తులన్నిటినీ అమ్మి వేయడానికి టి. టి. డి. నిర్ణయించిందని కూడా శ్రీ రాజగోపాల రాజు తెల్పారు. వాటిని అమ్మగా వచ్చిన డబ్బును బాంకులో వేస్తారు.

ఎప్పటిలా జనవరిలో తిరుపతిలో నలభై వేల రూపాయిల ఖర్చుతో నేత్ర చికిత్సా శిబిరం నిర్వహింప బడుతుంది. ఈ మొత్తాన్నే కాకుండా టి. టి. డి. లోగడ నేత్ర చికిత్సా శిబిరాల ఖర్చు నిమిత్తం రు. 25,000లను మంజూరు చేసింది.

కార్యనిర్వాహణాధికారికి కొన్ని అధికారాలను ఇవ్వడం వల్ల, సిబ్బందికి కార్యనిర్వాహకాధికారి కొన్ని అధికారాలను ఇవ్వడం వల్ల ఈ సారి బోర్డు సమావేశం ముందుకు అరవై అంశాలు మాత్రమే వచ్చాయి. వాటన్నిటినీ బోర్డు ఒక పూటలోనే పరిశీలించగలిగింది.

నగర వార్తలు

కవితలపోటీ గడువు పొడిగింపు

అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని యువభారతి మహిళా విభాగం యావద్భారత దేశంలోని స్త్రీలకైన ప్రకటించిన కవితల పోటీకి కవితలు పంపవల్సిన ఆఖరు తేదీని డిసెంబరు 2 నుండి 15వ తేదీకి పొడిగించడమైనదని సంయుక్త సమావేశకర్త శ్రీ తాళవల్లి మురళీధర తెలియజేస్తున్నారు.

పారిశ్రామిక వివాదం

మెహదీపట్నం ఆర్. టి. సి. జిల్లా మేనేజరుకు కండక్టరు శ్రీ సి. వి. రాములుకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు కార్మిక న్యాయస్థానానికి నివేదించింది.

గురజాడ వర్ధంతి

ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల ఆవరణలో నవంబరు 30న మహాకవి గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి జరిగింది. అధ్యాపకులు విద్యార్థులు గురజాడ జీవితాన్ని గూర్చి, రచనల గూర్చి ఉపన్యసించారు. సభకు ప్రధానాచార్యులు శ్రీ కె. కె. రంగనాథాచార్యులు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర బాలానంద సంఘము జరిపిన సభలో శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి గురజాడవారు తెలుగు భాషకు చేసిన సేవను గురించి ఉపన్యసించారు. "దేశమును ప్రేమించుమన్నా" అను ప్రసిద్ధ గేయములో గురజాడ వారు ఏనాడో, యీనాటి 20 సూత్రాల పథకాన్ని ప్రబోధించారని "అన్నయ్యగారు" చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సహాయ సంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కమ్మూరి కృష్ణంరాజు ముఖ్యఅతిథిగా వచ్చారు. గత నెలలో బాలానంద సంఘం జరిపించిన వివిధ పోటీలలో గెలుపొందిన బాలుర బహుమతుల ప్రదానం జరిగింది.

బాలానందం బాలలు, గురజాడవారి "పుత్తడి బొమ్మపూర్ణమ్మ" సంగీత నాటికను ప్రదర్శించారు. శ్రీమతి కామేశ్వరమ్మ స్వాగతం పలుకగా, శ్రీమతి కె. సుగుణమణి వందన సమర్పణ గావించారు.

20 సూత్రాల పథకంపై సదస్సు

సిటీ సెంట్రల్ లైబ్రరీ (అశోకనగర్)లో ఇవాళ సాయంత్రం 5 గంటలకు గాంధి కల్చరల్ యువభారతి ఆధ్వర్యాన ఏర్పాటైన సదస్సులో "20 సూత్రాల ఆర్థికాభివృద్ధి పథకం" గురించి విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ బి. రాజారాం, రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ పి.నరసింగరావు, రాష్ట్రవాణిజ్య సంస్థ అధ్యక్షుడు శ్రీ కోట పున్నయ్య, హైదరాబాదు జిల్లా సర్పంచ్ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజ రెడ్డి, శ్రీ టి. వెంకట రామయ్య ప్రభృతులు ప్రసంగిస్తారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహిస్తారు.

ముఖ్యమంత్రికి అభినందనలు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ సంఘ ఉద్యోగస్తుల సమాఖ్య అధ్యక్షుడు ఆర్. గాలిప్‌సింగ్ డి. ఎ. అలౌవెన్సుల పెంపుపై ముఖ్యమంత్రికి అభినందనలు తెల్పారు. మార్కెట్ సంఘ ఉద్యోగస్తులకు పెన్షనరీ సదుపాయములు కొద్ది రోజులలో కల్పించవలసిందిగా ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

నాగ్గనతరగతి ఉద్యోగుల యూనియన్ నగర సంఘ అధ్యక్షుడు ఎం. ఈశ్వరయ్య, కార్యదర్శి వి. వెంకటస్వామి నాల్గవతరగతి ఉద్యోగుల డి.ఎ.ను పెంచినందుకు ముఖ్యమంత్రికి అభినందనలు తెల్పారు.

వీర్లపాలెం సొసైటీ: రిజిస్ట్రారు ఉత్తర్వు 'స్టే'

హైదరాబాదు, డిసెంబరు 6 : తెనాలి తాలూకా వీర్లపాలెం టెనెంట్స్ కో—ఆపరేటివ్ సొసైటి నిర్వాహక సంఘాన్ని రద్దు చేయడం ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రారు తన నెల 4న జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం నేడు 'స్టే' చేసింది.

వెలను పరిశీలించండి. గుణమును పరీక్షించండి.

పాయింట్

అతి వాణ్యమైన బట్టల సబ్బుపొడి



నిరూపించటానికి మీకొక పాయింట్!

ఈ క్రింది ఇవ్వబడిన వెల పరిశీలన పట్టిలో పాయింట్ సబ్బుపొడి అమ్ముడు వెలను అన్ని సైజ్ ప్యాక్‌లకూ ఇవ్వబడినది. బజారులో దొరికే వేరే శ్రేష్ఠమైన సబ్బుపొడి వెలలను మీరు ఈ క్రింది పట్టిలో వ్రాసి పోలించండి; అప్పుడు అతి శ్రేష్ఠమైన పాయింట్ ఎంత తక్కువ దరో మీకే తెలుస్తోంది. వెలను ఒకే తూకంగల లేక దానికి దగ్గిరగల ప్యాక్‌లతో పోలించవలెను. పాయింట్ ప్యాక్‌లకంటె తక్కువ తూకంగల ప్యాక్‌ల దరలు కొంచెం తక్కువ ఉండవచ్చునని గమనించవలెను. (ఆనగా మా 750 గ్రాం ప్యాక్ వెలకన్నా వేరే 700 గ్రాం ప్యాక్ వెల, మరియు మా 50 గ్రాం ప్యాక్ వెలకన్నా వేరే 40 గ్రాం ప్యాక్ వెల తక్కువ ఉండవచ్చు)

వెల పరిశీలన పట్టి:

అమ్ముడు వెల - పన్నులు ప్రత్యేకం								
డిటర్జెంట్	750గ్రాం	700	550	500	250	200	50	40
పాయింట్	రూ 8.90	—	6.80	—	—	2.63	0.71	—

ఊదిలోం! ఈ కూపన్నును నేడే పంపండి!

ముగింపు తేదీ: 10.12.75

ఈ క్రింది కూపన్నులో మీ పేరు, అడ్రస్సు వ్రాసి, మాకు పంపండి. మేము మీకు ఒక పాయింట్ ప్యాక్‌ను వుచితంగా పంపెదము, అది తెల్ల బట్టలను మరియు కలర్ బట్టలను ఎలా శుభ్రపరచునో, దానియొక్క సౌమ్యత, చేతులకు మృదువుగా ఉండుట - వీటిని మీరే పరిశీలించండి. అప్పుడు మీకొక మంచి పాయింట్ దొరికినట్లు అనిపిస్తోంది

ప్రతియొక్క పాయింట్ ప్యాక్ అతి వాణ్యమైనదని మరియు బట్టలకూ చేతులకూ నిరపాయకరంబైనదని గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు, వారిచే గ్యారంటీ ఇవ్వబడినది.

ఇక్కడ కత్తిరించండి

పేరు : _____ APT2.A

అడ్రస్సు : _____

సూచన: ప్రతి ఇంటికి ఒక ఉచిత ప్యాకును మాత్రం పంపబడును. ఇది హైదరాబాద్/సికిందరాబాద్ నగరాలకు మాత్రం పరిమితం.

కవర్‌మీద 'పాయింట్ కూపన్' అని వ్రాసి 10.12.75లోగా మాకు చేరేట్లు పంపండి.

మైసూర్ సేల్స్ ఇంటర్‌నేషనల్ లి., 36, కన్నింగ్‌హ్యాం రోడ్డు, బెంగుళూరు-560 052

గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరి, బెంగుళూరువారి ఒక శ్రేష్ఠమైన ఉత్పత్తి

FCI

జీ పు అమ్మకము

చక్కగా పనిచేయు స్థితిలో వున్న 1968 మాడల్ విల్లీస్ జీపు అమ్మబడును. ఆసక్తి గల వ్యక్తులు, తేది 17—12—1975 నాడు లేక అంతకు ముందుగా రు. 2— చెల్లించి అమ్మకపు షరతులు మరియు నిబంధనలు తెలిసి కొనుటకై టెండరు ఫారములను కొనగోరడమైనది.

ది రీజనల్ మేనేజరు,
ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
5—10—173 ఫతే మైదాన్ రోడ్,
హైదరాబాద్—500004. (వి. వి.).

అనేకములైన పండులను అనేకవిధములైన రోగముల్ల బారినపడ కుండుటకు —

కొత్త కోరోథేన్-80

జబ్బుపుట్టుకల నివారిణి

('కోరకాంబి'ని అందజేసినవారి తయారీ)

కొత్త, కోరోథేన్-80 టింక్‌ను ధాతువుగా కలిగినది. మామూలు కాపర్‌ను ధాతువుగా కలిగిన బూజువ్యాధి నివారిణిలకంటే అధిక తీవ్రవంతమైన శక్తిని కలిగినది.

పాలిపోవుట, మాడిపోవుట, ఆకుపొడ, పొగమంచుట మొదలగు బలుబిధములైన రోగములను నిరోధించి, నశింపజేసి — వరి, పొగాకు, మిరప, బంగాళదుంప, వంగ మొదలుగాగల కూరగాయలు మరియు ద్రాక్ష, నిమ్మజాతి పండ్లకు నిశ్చయంగా సంరక్షణ చేకూర్చుతుంది దిక్కని కోరోథేన్-80.

తయారుచేయువారు,
కోరమాండల్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్,
12, పోలీస్ కమిషనర్స్ ఆఫీస్ రోడ్డు,
ఎగ్మూరు, మద్రాసు 600008

G. CIP. 2 Tel.

ఏడు కొండల వాడి భక్తులకు ఒక శుభవార్త — స్వామి కర్పించే మీ నగదు ముడుపులు యిప్పుడు మా బ్రాంచీలన్నింటిలోను ఎలాంటి కమీషన్ లేకుండా అంగీకరింపబడతాయి. మీరు చేయవలసిందల్లా మీ ముడుపును తిరుమల-తిరుపతి దేవస్థానం ఖాతాకు జమకట్టడం మాత్రమే. ఈ సౌకర్యాన్ని వినియోగించుకొనండి.



ది వైశ్య బ్యాంక్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీస్:
అవెన్యూ రోడ్,
బెంగుళూరు-560 002
చైర్మన్:
యం. వి. యన్. శెట్టి

Bachana VB-17 Tel

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor : S. Radhakrishna, Phones: 36992, 35867.

చౌకరకం రెడీమేడ్ దుస్తులపై అమ్మకం పన్ను రద్దుకు విజ్ఞప్తి

పామిడి, డిశంబరు 5: పేదవారికి అందుబాటులో వుండేవిధంగా చౌకగా తయారు చేసే విక్రయించే రెడీమేడ్ దుస్తులపై అమ్మకంపన్ను రద్దుచెయ్యాలని స్థానిక రెడీమేడ్ వ్యాపారస్థులసంఘం ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

చిన్న రెడీమేడ్ వ్యాపారస్థుల కష్టాల గురించి ఈ విజ్ఞప్తిపత్రంలో ఈ విధంగా పేర్కొన్నారు: మిల్లులో పనికి రాని బట్టలను మొత్తంగా కొని వాటిని దుస్తులుగా తయారుచేసి పుట్ పాత్‌లపైన, సంతలలోను, వెత్తిన మూట పెట్టుకుని తిరిగి గ్రామాలలో విక్రయిస్తున్నాము. ఇవి అమ్మగా వచ్చినది రెండు పూటలా తినడానికి చాలీచాలనట్టుగా వున్నది. ఈ వ్యాపారంపై అమ్మకం పన్ను విధించారు. అమ్మకం పన్నుకు సంబంధించిన లెక్కలను సరిచూడటానికి ఒక గుమస్తాను పెట్టుకోవాలి. ఫ్రాకు, నిక్కరు, స్లాకులు మొదలైనవి రూపాయినుంచి రెండురూపాయల వరకు అమ్ముతున్నాం. ఇటువంటి చిన్నమొత్తాలపై వచ్చే తక్కువ ఆదాయానికి ఎక్కువ జీతంతో గుమస్తాలను వుంచుకొనడం అసాధ్యం. పామిడి గ్రామంలో దాదాపు 2000 కుటుంబాలను, ఉపయోగించి ఈ దుస్తులను తయారుచేస్తున్నారు. రెండువేలమంది స్త్రీపురుషులకు జీవనోపాధి కల్పించే ఈ వ్యాపారం ఆదాయపు పన్ను వెయ్యడంవల్ల స్తంభించిపోడానికి ఆస్కారంవుంది. అందుచేత రు 5 లోపు దుస్తులపై ఈ పన్నును తొలగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

బొగ్గుగని ప్రమాదంలో ముగ్గురి మృతి

అసన్‌సోల్, డిశంబరు 6: ఇక్కడకు 12 కిలోమీటర్లలోని సత్‌గ్రామ్ బొగ్గుగని పైకప్పు కొంత కూలిపోయిన ఫలితంగా గనిలో పని చేస్తున్న ముగ్గురు కూలీలు మరణించారు. వారి కుటుంబాలకు రు.300 చొప్పున ఉచిత సహాయం మంజూరు చేయడం జరిగింది.

రాష్ట్రంలో పరిశ్రమలవ్యాప్తికి పలుచర్యలు

హైదరాబాదు, డిశంబరు 5: భారత ప్రభుత్వం యిటీవలనే కలకత్తాలోని కేశోరాం ఇండస్ట్రీస్ కంపెనీకి కరీంనగరం జిల్లా పెద్దపల్లిలోని బసంతనగర్‌లో ఇది వరకు వారు ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీని విస్తృత పరచడానికి మంజూరీ యిచ్చింది. దీనివల్ల ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి సాలీనా 4వ్వర లక్షల టన్నుల నుంచి 9 లక్షల టన్నులకు పెరుగుతుంది.

దిగువ పేర్కొన్న పరిశ్రమలను విస్తరించడానికి కూడా భారత ప్రభుత్వం మంజూరీ యిచ్చింది. హైదరాబాద్ నవత్‌నగర్, కూకట్‌పల్లిలోని ఐ. డి., యిల్. కెమికల్స్ లిమిటెడ్ సంస్థ ఈ ఫ్యాక్టరీలో ప్రేలుడు పదార్థాల ఉత్పత్తి సాలీనా 30,000 టన్నులకు పెరుగుతోంది. విశాఖపట్నం జిల్లా ఏటికొప్పాకలోని సహకార వ్యవసాయ, పారిశ్రామిక సంఘం ఉత్పత్తి చేసే చక్కెర రోజుకు 1,000 టన్నుల నుంచి 1,500 టన్నులకు పెరుగుతుంది. ఇండియన్ డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ లిమిటెడ్ సంస్థకు హైదరాబాదులో సాలీనా 1,000 కిలోల సెలిడైన్ హైడ్రోక్లోరైడ్ ఉత్పత్తి చేయడానికి లైసెన్సు ఇవ్వబడింది. బొంబాయిలోని స్టీల్ క్రాట్ ప్రయివేటు లిమిటెడ్‌కి విశాఖపట్నంలో సాలీనా 10,000 టన్నుల స్టీలు పైపులు ట్యూబులు ఉత్పత్తి చేయడానికి లైసెన్సు యివ్వబడింది.

రాష్ట్రం నుంచి ఎగుమతి చేయడానికి వస్తువులను ఉత్పత్తి చేస్తున్న పరిశ్రమలను ఆధునికం చేయడానికి పరిశ్రమల శాఖ అనేక చర్యలు తీసుకొంది. తమ పరిశ్రమలను ఆధునికీకరణ చేయడానికి శ్రద్ధ తీసుకొంటున్న పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందజేస్తున్నాయి.

సుఖ దాంపత్య జీవితం పొందండి

భారత ప్రఖ్యాత డా. రాయ్
(Govt. Regd. of Hyd. Bombay and Bhopal)
సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి.
శుక్లస్వప్నము, శీఘ్రస్కలనము, నపుంసకత్వము, హస్తప్రయోగమువలన వరమూల బలహీనత, కోల్పోయిన యౌవ్వన జీవితము పొందండి.
సంప్రదించు వేళలు: ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9.30గం. వరకు
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, గాంధినగర్, విజయవాడ—3. ఫోన్: 74658.

యు. పి. పాలనలో తోడ్పాటుకు కేంద్ర మంత్రుల సంఘం

మర్రి చెన్నారెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, డిశంబరు 6: ఉత్తరప్రదేశ్ పరిపాలనలో తనకు తోడ్పడేందుకుగాను ఆ రాష్ట్రానికి సంబంధించిన కేంద్రమంత్రులతో ఒక సంఘాన్ని రాష్ట్ర గవర్నరు శ్రీ మర్రి చెన్నారెడ్డి త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ విషయాన్ని ఆయనే ఇక్కడ ప్రకటించారు.

ఇంతవరకు తమ రాష్ట్రంలో 20 అంశాల కార్యక్రమాల అమలు సమన్వయ సంఘం ఏర్పాటుకాలేదని ఆయన పత్రికలవారికి తెలియచేశారు. యు. పి. సి. సి. అధ్యక్షునితో సంప్రదించి త్వరలో దానిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇంకా అది ఏర్పాటు కాకపోయినా ఆ సంఘం 9 వ తేదీన సమావేశం కాగలదన్నారు. అంటే ఈలోగానే దానిని ఏర్పాటు చేయడం జరుగుతుందనుకోవచ్చు. పని జరగడం నాకు ముఖ్యం అన్నారాయన.

యు. పి. లో రాష్ట్రపతి పాలన విధించాక ఆయన ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి. వచ్చిన వెంటనే రాష్ట్ర పార్లమెంటు సభ్యులను యు. పి. నివాస్‌లో కలుసుకున్నారు. తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని వెళ్లి చూచారు.

బల్గేరియా భారతమధ్య వాణిజ్యం పెంపుదల: ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6: బల్గేరియా, భారత దేశాల మధ్య 1976 లో వాణిజ్యాభివృద్ధికి సంబంధించి కుదుర్చుకొన్న ఒప్పందంపై ఇక్కడ సంతకాలు జరిగాయి. ఉభయదేశాల మధ్య 1976 లో వాణిజ్యం విలువ రూ. 95 కోట్లకు పెంచాలని ఉద్దేశిస్తున్నారు. ఈ ఒప్పందానికి అనుగుణంగా మన దేశం నుంచి రూ. 51 కోట్ల 50లక్షలు విలువచేసే సరుకులు ఎగుమతి చెయ్యాలనీ, రూ. 42 కోట్ల 50 లక్షలు విలువచేసే సరుకులుదిగుమతిచేసుకోవాలనీఉద్దేశిస్తున్నారు.

బలంగల వాడిదే లోకం

బలంతో పొంగారే వాడే విజేత అన్ని రంగాల్లో. మరి నీరస పడటం దేనికి ? శక్తి వుంటుకుని పులిలాగ రే. నేటి టానిక్ బిళ్ళ ఒకాసా.
బలం, ఆరోగ్యం, శక్తి అన్నీ మరేంకావాలి యింతకన్నా మీకు ?

శక్తివంతమైన జీవనానికి
ఒకాసా
మగ వారికి వెంది బిళ్ళలు
అన్ని మందుల దుకాణాల్లో దొరుకుతుంది
OKASA CO. PVT. LTD
12 K Gunbow Street.
P.B. No 396,
Bombay-400 001

కొత్తధనానికి సరికొత్త తరానికి. నాంది పలికిన నవీన సృష్టి...
రెండవ వారాన్ని మించిన మూడవ వారం





80 వ రోజు
డబ్బుతో కొండమీద దేవుణ్ణి అందుకోవచ్చా?
దేవునితో సవాల్ చేసిన మానవుని విచిత్ర గాథ!
దాసరి నారాయణరావు
అల్లురామలింగయ్య
సమర్పించు
గీతా ఆర్ట్స్ ప్రొడక్షన్స్
దేవుడే దిగివస్తే

నిర్మాతలు: దాసరి సత్యనారాయణ మూర్తి, అల్లు అరవింద్ B.Sc.,
సౌండ్ ఇంజినీర్: అనిల్ ప్రభాకర్ వింటర్ ప్రైజెస్
తెలంగాణా: శ్రీ తారకరామ, రాయలసీమ: నవభారత్ • శ్రీ మీనాక్షి
సర్కారు జిల్లా హక్కుదారు: లక్ష్మీ వింటర్ ప్రైజెస్ బంగారెడ్డి గూడెం
YEKAY

50 వ వారం
హైద్రాబాద్
విశాఖపట్నం... రాజమండ్రి
విజయవాడ... తిరుపతి
ANNAPURNA PUBS
మంత్రాలయస్వామి
alpana
అన్నపూర్ణ